మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
అమరావతి
ఎన్టీఆర్ | కృష్ణా | గుంటూరు
పల్నాడు | బాపట్ల | ప్రకాశం
గురువారం 21 మే 2026 పేజీలు : 16

కోనేరుకు భద్రత కరువు!

- ఫలితంగా ఆత్మహత్యలకు నిలయం అన్న చందంగా పరిస్థితి
- గతంలో ఓ మహిళ కోనేరులో దూకి ఆత్మహత్య
- తాజాగా ఓ వృద్ధ మహిళ ఆత్మ హత్యా యత్నం
- స్థానికుల ఆందోళన
- గోడను ఎత్తు పెంచి పటిష్టంగా నిర్మించాలని కోరుతున్న ప్రజలు

మంగళగిరి మే 20 (మనసులో మాట).. మంగళగిరి పెద్ద కోనేరుకు ఎంతో ప్రఖ్యాతి ఉంది. ఇదే సమయంలో ఇది గతంలో మంగళగిరి సూసైడ్ స్పాట్ గాను పిలువ బడేది. ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుని మృతి చెందిన దుర్ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా కోనేరు చుట్టూ రక్షణ వలయాన్ని గతంలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పడమర వైపు కొద్ది భాగం గోడ లేదు. రక్షణ వలయం బలహీన పడటంతో కోనేరులోకి ప్రవేశించే వీలు ఏర్పడి ఆందోళన కలిగిస్తోంది. - మిగతా వార్త 3లో

హైవే ప్రమాదాల దృష్ట్యా

క్రిటికల్ కేర్ మంజూరు

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

మిగతా 3

గురజాలలో

భానుడి భగభగ

45.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు

గురజాల, మే 20:(మనసులో మాట).. బుధవారం గురజాల లో 45.6 డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది.తీవ్రమైన ఎండల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో రోడ్లపై రాకపోకలు పూర్తిగా తగ్గిపోయాయి.అదేవిదంగా 20 తారీఖు నుండి 24వ తారీకు వరకు ఇదే ఎండ తీవ్రతలు ఉంటాయి అని వాతావరణ శాఖ హెచ్చరిక ల నేపథ్యంలో అధికారులు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు బయట కు రాక పోవటం మంచిది అని సూచిస్తున్నారు. నీరు, కొబ్బరి నీరు, మజ్జిగ ఎక్కువ తీసుకోవా లని అధికారులు సూచనలు చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమీక్ష సమావేశం

పెదకూరపాడు, మే 20, మనసులో మాట: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజనా సిన్హాతో కలిసి అమరావతి మండల కేంద్రంలో నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీరాములు, సిఆర్డిఏ సబ్ కలెక్టర్ సుజాత, ఏడి కీర్తి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఐదుగురు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.
సమావేశంలో భూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలను వేగంగా అందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.
ప్రజా సేవలో సమన్వయం, బాధ్యత, వేగం పెరగాలని అధికారులతో పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని తెలిపారు.

నియంత్రణ తప్పుతున్న మైనర్ డ్రైవింగ్.. ప్రమాదాలకు దారి

వేటపాలెం మే 20 మనసులో మాట.. లైసెన్స్ లేకుండా అతివేగంగా ట్రాక్టర్లు నడుపుతున్న మైనర్లు.. ప్రజల భద్రతపై స్థానికుల ఆందోళన, అధికారుల తక్షణ చర్యలకు డిమాండ్ బాపట్ల జిల్లా వేటపాలెం మండల పరిధిలో మైనర్ బాలురు ట్రాక్టర్లు నడుపుతున్న ఘటనలు రోజురోజుకూ పెరుగుతూ ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే రోడ్లపై ట్రాక్టర్లు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.

జనసంచారం ఎక్కువగా ఉండే ప్రధాన రహదారులు, వీధులు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ట్రాక్టర్లను అతివేగంగా నడపడం వల్ల ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు తిరిగే ప్రాంతాల్లో కూడా వేగం తగ్గించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

అవగాహనలేని డ్రైవింగ్‌కు తోడు కొన్ని ట్రాక్టర్ల కు బ్రేకులు సరిగా పనిచేయకపోవడం మరింత ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తోందని స్థానికులు చెబుతున్నారు. ప్రశ్నించిన వారితో కొందరు వాగ్వాదాలకు దిగుతున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని సమాచారం.

ట్రాక్టర్లకు సరైన పత్రాలు, ఇన్సూరెన్స్, డ్రైవర్‌కు చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉన్నాయా లేదా అన్న విషయాలను అధికారులు కఠినంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. మైనర్లకు వాహనాలు అప్పగిస్తున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ప్రత్యేక డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మైనర్ డ్రైవింగ్‌ను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యం

-'నీడ్స్' ఎన్జీవో అవగాహన సదస్సు - ముఖ్య అతిథిగా హాజరైన డిసిపిఓ శౌరీరాజు

నరసరావుపేట మే 20 (మనసులో మాట): న్యూ ఎడ్యుకేషనల్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ (నీడ్స్)ఎన్జీవో వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. సమాజానికి శాపంగా మారిన బాల్య వివాహాలను అరికట్టడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపిఓ శౌరీరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలు శారీరకంగా మానసికంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని వారి భవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరమని ఇలాంటి వాటిని ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన పిలుపునిచ్చారు. 'నీడ్స్' ఎన్జీవో కోఆర్డినేటర్ రామచందర్రావు మాట్లాడుతూ సమాజంలో ఇంకా అక్కడక్కడా జరుగుతున్న బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడానికి తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. బాల్య వివాహాల నిరోధానికి సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కమ్యూనిటీ సోషల్ వర్కర్లు ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను చట్టపరమైన రక్షణలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయగలమని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు మరియు పిల్లలు పాల్గొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

బూత్ లెవెల్ ఏజెంట్ల లిస్ట్ 31 లోపు అందించండి

గుంటూరు మే 20 (మనసులో మాట).. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జూన్ 15 నుండి జూలై 14 వరకు జరగనున్న నేపథ్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజంట్ల లిస్టుని ఈ నెలాఖరులోపు అందించాలని 95 గుంటూరు తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ, కమిషనర్ కె.మయూర్ అశోక్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఏజంట్లను నియమించుకొని వివరాలను అందించాలని, వారికి జూన్ 5 నుండి 14వ తేదీలోపు శిక్షణ జరుగుతుందన్నారు. నూతన ఓటు నమోదుకి జూలై 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండే వారు అర్హత పొందుతారన్నారు. ఫారం-6, 7, 8, డిఎస్ఈ లను ఈ నెల 25 వరకు వచ్చిన వాటిని బిఎల్ఓల ద్వారా వెరిఫికేషన్ చేయించి, నెలాఖరులోపు పూర్తి చేస్తామని, అందుకు బిఎల్ఓ సూపర్వైజర్లు కూడా క్షేత్ర స్థాయిలో ప్రత్యక్ష పరిశీలన చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశంలో అదనపు కమిషనర్ (ఇంచార్జి), పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ జి.సాంబశివరావు, ఏఈఆర్ఓ సిహెచ్.శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు నాగమల్లేశ్వర రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు సిహెచ్.తిరుపతిరావు, ఓంకార్ (టిడిపి), త్రినాద్ (జనసేన), దాసరి జాన్ బాబు (వైఎస్ఆర్సీపీ), ఖాసిం షాహెద్ (సిపిఎం), జానీ బాష, ఇఫ్తీకార్ అహ్మద్(కాంగ్రెస్), సిహెచ్.వాసు (బిఎస్పీ), తాతా సేవా కుమార్ (అమ్ ఆద్మీ పార్టి) పాల్గొన్నారు.



చీరాలలో వైద్యాభివృద్ధికి సహకారం..

అందించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసిన జనసేన నాయకులు

వేటపాలెం మే 20 మనసులో మాట.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చీరాల వచ్చిన సందర్భంగా చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. చీరాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖకు అవసరమైన నిధులు మంజూరు చేయడంలో సహకరించాలని వారు మంత్రిని కోరారు. అలాగే చీరాలలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి జనసేన పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. చీరాల నియోజకవర్గ దశదిశలను మార్చేలా ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. మంత్రి ని కలిసిన వారిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం మండల అధ్యక్షులు ఉగ్గిరాల మార్కండేయులు, సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, లక్కాకుల నాగేశ్వరరావు, పాపిశెట్టి అంజిబాబు, లాయర్ కనపర్తి రామారావు పాల్గొన్నారు.

కువైట్‌లో చిక్కుకున్న చంద్రగిరి మహిళకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి, మే 20: తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే మీడియా కథనాలపై ముఖ్యమంత్రి కార్యాలయం తక్షణం స్పందించింది. బాధిత మహిళను సురక్షితంగా భారత్‌కు తీసుకురావడానికి అత్యవసర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఉపాధి కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లిన భాగ్యవతి అక్కడ గృహ సహాయకురాలిగా పనిచేస్తుండగా, ఉద్యోగ వీసా కల్పించకుండా ఏజెంట్లు నిర్లక్ష్యం చేసినట్టు తెలిసింది. అంతేకాకుండా తనను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నట్టు కుటుంబ సభ్యులకు, సోషల్ మీడియా ద్వారా బాధితురాలు సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేశారు. స్వదేశానికి తిరిగి పంపించాలని కోరితే డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారని ఆమె ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో ఏపీ ఎన్ఆర్టీ వెంటనే స్పందించి, కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపింది. బాధితురాలి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, ఆమెను తక్షణం స్వదేశానికి రప్పించే దిశగా ప్రయత్నిస్తోంది. అదేవిధంగా సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ చేపట్టాలని, అవసరమైతే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. తిరుపతి జిల్లా యంత్రాంగం, చంద్రగిరి పోలీస్ స్టేషన్ అధికారులు కూడా భాగ్యవతి కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ భరోసా ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని, భాగ్యవతి సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చే వరకు అన్ని విధాల సహకారం అందిస్తామని ఆమె కుటుంబ సభ్యులకు అధికారులు తెలిపారు.

హైవే ప్రమాదాల దృష్ట్యా

క్రిటికల్ కేర్ మంజూరు

చీరాల మే 20(మనసులో మాట).. రాష్ట్రంలో హైవే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం క్రిటికల్ కేర్ యూనిట్లను మంజూరు చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ వైద్యశాలను సందర్శించిన సందర్భంలో మంత్రి మాట్లాడారు. పర్యటనలో భాగంగా ముందుగా స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం చీరాల నియోజకవర్గ ప్రగతి సభ, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీక్షలో ఎమ్మెల్యే తో కలసి పాల్గొన్నారు. తదుపరి ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మా ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో చీరాల ఆరోగ్య రంగం సరికొత్త రికార్డులతో ప్రగతి పథంలో దూసుకుపోతోందని అన్నారు.

100 పడకల సామర్థ్యమున్న చీరాల ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది అదనంగా 190 పడకలను నడుపుతూ రోగులకు అద్భుతమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. గతంలో నెలకు 7 వేల లోపు ఉన్న ఓపీ.. ఇప్పుడు సగటున 22 వేలకు పైగా పెరిగిందని తెలియజేశారు. ల్యాబ్ పరీక్షలు రికార్డు స్థాయిలో 2.46 లక్షలకు చేరడం ప్రభుత్వ వైద్యంపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం అన్నారు. హైవే ప్రమాదాల దృష్ట్యా చీరాలకు ₹3 కోట్లతో 'క్రిటికల్ కేర్ బ్లాక్' (సీసీబీ) తో పాటు మొత్తం ₹7 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గుండెపోటు బాధితుల కోసం ₹40,000 విలువైన క్లాట్-బస్టర్ ఇంజెక్షన్‌ను 'స్టెమీ' (స్టేమి) ప్రాజెక్ట్ కింద ఉచితంగా అందించి చీరాలలో 42 మంది ప్రాణాలు కాపాడాం.

ఈనాటి మంత్రి పర్యటనలో జేసీ ఎస్. భావన వశిష్ఠ్ (ఐ.ఏ.ఎస్.), ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, హాస్పటల్ సూపర్నెంట్, డాక్టర్స్, హాస్పిటల్ సిబ్బంది, స్థానిక తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోనేరుకు భద్రత కరువు!

- మొదటి పేజీ తరువాయి... ఇక్కడ నిత్యం ప్రజలు తిరుగుతుంటారు. మూగ జీవాలు సంచరిస్తుంటాయి. ఆదమరిచినా పశువులు ప్రమాదవశాత్తు కోనేటిలో పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కొద్ది నెలల క్రితం ఓ మహిళ కోనేటిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఇటీవల మరో వ్యక్తి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు చెబుతున్నారు. తాజాగా మంగళవారం రాత్రి ఓ వృద్ధ మహిళ కోనేరుకు ఉత్తరం వైపు నుండి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా స్థానికులు గమనించి ఆమెను కాపాడారు.

ఇనుప సువ్వలతో కోనేటి గోడలపై ఏర్పాటైన రక్షణ వలయం ఊడి పోతోంది. ఫలితంగా ఆత్మహత్యలు చేసుకోవాలని ముందుకొచ్చే వారికి ఇది సులువైన మార్గంగా దర్శనమిస్తోంది.

గోడ ఎత్తుగా నిర్మిస్తేనే

పెద్ద కోనేరు అభివృద్ధి పనులను నిర్వహించేందుకు గత వైఎస్ఆర్సిపి హయంలో పడమర వైపు గోడను పగల గొట్టారు. ప్రస్తుతం పనులు జరగటం లేదు. కేవలం కొద్ది భాగం మినహా రక్షణ వలయం కనుమరుగవుతోంది. దీంతో ఆత్మహత్యలు తిరిగి ప్రారంభమయ్యే పరిస్థితి వరుస ఘటనల దృష్ట్యా కనిపిస్తోంది. పెద్దకోనేరుకు రక్షణ గోడను మరో అయిదు అడుగులు అదనంగా నిర్మించడంతో పాటు కోనేరులోకి దిగేందుకు వీలు లేకుండా చర్యలు చేపడితే ప్రమాదం నుంచి తప్పించినట్లు అవుతుందని, ఆ దిశగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జీవితంలో మరపురాని అనుభవంగా

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఢిల్లీ పర్యటన

గుంటూరు మే 20 (మనసులో మాట). . ఢిల్లీ పర్యటన ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జీవితంలో మరపురాని అనుభవంగా మిగులుతుందని జిల్లా కలెక్టర్ సాయి కాంతవర్మ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం గుంటూరులోని ఎస్‌కేబీఎం ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఢిల్లీ విద్యా విహారయాత్రను ఏర్పాటు చేస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, విద్యావేత్తలు, దాతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం ఎయిర్ పోర్టుకు విద్యార్థులు ప్రత్యేక బస్సులో బయల్దేరి వెళ్లారు. ఈ బస్సును ఎమ్మెల్యే గళ్ళా మాధవి,కలెక్టర్ సాయి కాంత్ వర్మ జెండా ఊపి పంపారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఇలాంటి అరుదైన అవకాశాన్ని పొందడం గర్వంగా ఉందని విద్యార్థులు తెలిపారు.

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఢిల్లీకి పంపించడం గళ్ళా మాధవి నాయకత్వానికి నిదర్శనమన్నారు. ప్రజల్లో ఉండే నాయకురాలిగా ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం సాధారణమే కానీ, వాటిని కార్యరూపంలోకి తీసుకురావడం చాలా అరుదు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ఢిల్లీకి పంపించడం గొప్ప సందేశం" అని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను "భావ విప్లవ నాయకుడు"గా అభివర్ణించిన ఆయన, ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. సమసమాజ నిర్మాణానికి విద్యే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ, "ప్రైవేట్ పాఠశాలలకే మంచి ఫలితాలు వస్తాయి" అనే అభిప్రాయాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెరిపివేశారని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధ్యమేనని ఈ విద్యార్థులు నిరూపించారని అన్నారు .

పెట్రోల్‌లో ఇథనాల్ శాతం 30కి పెంపు

- వాహనదారులకు పెరుగుతున్న సమస్యలు.. ఇంజిన్‌పై ప్రభావం ఉంటుందా?

పెదకూరపాడు, మే 20, మనసులో మాట: దేశంలో పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్ శాతాన్ని కేంద్ర ప్రభుత్వం దశలవారీగా 30 శాతం వరకు పెంచుతున్న నేపథ్యంలో వాహనదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం, విదేశీ చమురు దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, పాత వాహనాల వినియోగదారులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆటోమొబైల్ నిపుణులు చెబుతున్నారు. ఇథనాల్ మిశ్రమం అధికంగా ఉండటం వల్ల ముఖ్యంగా పాత బైకులు, కార్ల ఇంజిన్లపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇంధన పైపులు, రబ్బరు భాగాలు త్వరగా దెబ్బతినడం, మైలేజ్ తగ్గడం, ఇంజిన్ వేడెక్కడం వంటి సమస్యలు తలెత్తవచ్చని అంటున్నారు. ముఖ్యంగా జు20 లేదా అంతకంటే ఎక్కువ బ్లెండింగ్‌కు అనుకూలంగా తయారు చేయని వాహనాల్లో పనితీరు తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇథనాల్ నీటిని ఎక్కువగా ఆకర్షించే స్వభావం కలిగి ఉండటంతో ఇంధన ట్యాంక్‌లో తేమ చేరి ఇంజిన్ భాగాలు తుప్పు పట్టే అవకాశమూ ఉందని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువకాలం వాహనాలు నిలిపివేసే పరిస్థితుల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉండవచ్చని అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే కొత్తగా విడుదలవుతున్న వాహనాలు అధిక ఇథనాల్ మిశ్రమానికి అనుగుణంగా తయారవుతున్నాయని కంపెనీలు చెబుతున్నాయి. వాహనదారులు తమ వాహనం ఏ స్థాయి ఇథనాల్ బ్లెండింగ్‌కు అనుకూలమో తెలుసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక పెట్రోల్ ధరలు తగ్గుతాయనే ఆశ ఉన్నప్పటికీ, వాస్తవంగా వినియోగదారులకు ఎంతవరకు లాభం చేకూరుతుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో ఇథనాల్ బ్లెండింగ్ విధానంపై ప్రజల్లో చర్చ సాగుతోంది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు..

- 46 మందికి రూ.19.67 లక్షల ఆర్థిక సాయం..

వినుకొండ,మే 20,(మనసులో మాట).. అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు,పట్టణంలోని తన కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ఆంజనేయులు పాల్గొన్నారు, నియోజకవర్గానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ. 19,67,343/- ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోమంది నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు,అనారోగ్యం వల్ల ఆపదలో ఉన్న కుటుంబాలు ఆ సంక్షోభాన్ని అధిగమించి, తిరిగి సాధారణ జీవనాన్ని కొనసాగించేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు, ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని తమ ఆర్థిక, ఆరోగ్య ఇబ్బందులను తొలగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు, ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్సల కోసం డబ్బులు చెల్లించలేని స్థితిలో ఉన్న వారికి ముందస్తుగా ఎల్ఓసీ కూడా మంజూరు చేస్తూ ప్రభుత్వం భరోసా ఇస్తోందన్నారు, వినుకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల కాలంలో ఇప్పటివరకు మొత్తం 1,904 మంది లబ్ధిదారులకు రూ. 12,75,60,784 ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నామని వెల్లడించారు, లబ్ధిదారులందరూ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, తెలుగుదేశం పార్టీ ,జనసేన నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

దేశాయిపేట గ్రామపంచాయతీకి ఫ్రిడ్జ్, ప్రింటర్ బహుకరణ

వేటపాలెం మే 20 మనసులో మాట.. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పరిధిలోని దేశాయిపేట గ్రామపంచాయతీ కార్యాలయానికి బుధవారం ఈశ్వరి ఫ్లోర్ మిల్‌కు చెందిన దేశాయిపేట వాస్తవ్యులు సజ్జా శివశంకర్ రావు , వారి ధర్మపత్ని ఈశ్వరి ఫ్రిడ్జ్ మరియు ప్రింటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా సజ్జా శివశంకర్ రావు చేతుల మీదుగా వాటిని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్ణకుమారి , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి అవసరమైన సామగ్రిని అందించిన దాతలను స్థానికులు అభినందించారు.

దీపాలు వెలగవు.. అధికారులు పట్టించుకోరు

ప్రతిపాడు... మనసులో మాట న్యూస్ మే 20.. ప్రతిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు గ్రామంలో వెలగని వీధి దీపాలు. సంవత్సరానికి ఒకసారి దీపావళి వచ్చినట్టు, సంక్రాంతి పండక్కి కొత్త అల్లుడు వచ్చినట్టు,, ఎప్పుడో ఒకసారి మాత్రమే వెలుగుతున్న వీధి దీపాలు.. విద్యుత్ శాఖ వారికి చెబితే మాకు సంబంధం లేదు పంచాయతీ వారికి చెప్పండి అంటారు... పంచాయతీ వారికి చెబితే ఈరోజు బిజీగా ఉన్నాము రెండు లేదా మూడు రోజుల్లో వస్తాము అంటారు. రెండు లేదా మూడు రోజులు కాస్త ఆరు నెలలు అవుతుంది అయినా వాళ్ళకి తీరిక దొరకలేదు. స్థానిక రథం బజారు పాత రిజిస్టర్ ఆఫీస్ ఎదురు సందులో గత ఆరు నెలలుగా వెలగని వీధి దీపాలు,, ఎన్నో సార్లు ఫోన్ చేసినా ఫోన్ కూడా రెస్పాండ్ అవ్వరు. పంచాయత్ ఆఫీస్ కి వెళ్లి మాట్లాడదామని ఎక్కడికి వెళితే సారు మనకు దొరకరు. అయ్యా సారు ఒక్కసారి మా వీధి దీపాలు వెలిగించండి అయ్య, నిత్యం ఎంతోమంది ఈ మార్గంలో తమ పనులు నిమిత్తం వెళుతూ ఉంటారు, చిన్నారులు ట్యూషన్ కోసం అని కూడా వెళుతూ ఉంటారు, అసలే ఎండలు పెరిగిపోయినాయి, విష సర్పాలు తిరుగుతున్నాయి, ఏదైనా జరగడం జరిగితే ఎవరిది బాధ్యత, విద్యుత్ శాఖ వారిదా, పంచాయితీ వారిదా, ఓట్లు వేసి అధికారులు ఎన్నుకున్న మాదా, నీ గుసగుసలాడుకుంటున్న ప్రజలు..

ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి 32వ వర్ధంతి

- ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

- బీసీ రిజర్వేషన్లు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామికాభివృద్ధికి బ్రహ్మానంద రెడ్డి ఆద్యుడు

నరసరావుపేట మే 20 (మనసులో మాట): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహోన్నత నేత కాసు బ్రహ్మానంద రెడ్డి 32వ వర్ధంతి వేడుకలను నరసరావుపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పల్నాడు రోడ్‌లోని ఆయన విగ్రహానికి గురజాల మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి, పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ బ్రహ్మానంద రెడ్డి సేవలను రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. బ్రహ్మానంద రెడ్డి ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వాతంత్ర్య సమరయోధుడిగా ఎదిగారు. తన 14వ ఏటనే మహాత్మా గాంధీ ప్రసంగాల పట్ల ఆకర్షితులై ఆయనతో పాటు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. గాంధీజీ లాగే టోపీ ధరించడం ప్రారంభించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే స్థాయి నుంచి ముఖ్యమంత్రిగా కేంద్ర మంత్రిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్‌గా ఎదిగి రాష్ట్ర పదవుల నుంచి కేంద్ర పదవుల వరకు అనేక బాధ్యతలు స్వీకరించి ఆ పదవులకే వన్నె తెచ్చారని అటువంటి మహనీయుడు నరసరావుపేట వాసి కావడం పల్నాడు ప్రాంతానికే గర్వకారణమని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఉన్న తీవ్ర ఆహార కొరతను బెంగాల్ కరువు వంటి పరిస్థితులను అధిగమించడానికి బ్రహ్మానంద రెడ్డి ఎంతో కృషి చేశారు. నాగార్జునసాగర్, పోచంపాడు వంటి భారీ ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాకుండా శ్రీశైలం ప్రాజెక్టుకు నాంది పలికి ఈ పల్నాడు ప్రాంతాన్ని యావత్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు అని పరిశ్రమలు వస్తేనే యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే దూరదృష్టితో నాటి హైదరాబాద్ పరిసరాల్లో సుమారు 34 నుండి 40 జాతీయ స్థాయి పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి కల్పించారు. హైదరాబాద్ అభివృద్ధికి ఎంతగానో సహకరించారు. అలాగే సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ సాధనలో ఆయన పాత్ర మరవరానిది. వైజాగ్ స్టీల్ ప్లాంట్, ఇస్రో వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటుకు ఆయనే పునాది వేశారు. సమాజంలో అణగారిన వర్గాలకు చదువు, ఉద్యోగాలలో అవకాశాలు వస్తేనే సమాజం బాగుపడుతుందని నమ్మి, 1970లో మొట్టమొదటిసారిగా వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఆయనదే. నాటి హైకోర్టు ఈ రిజర్వేషన్లను కొట్టివేసినా, పట్టుబట్టి సుప్రీంకోర్టుకు వెళ్లి కేసు గెలిచి మరీ బీసీలకు న్యాయం చేశారు. నేటికీ ఆ జీవోనే అన్ని ప్రభుత్వాలకు ప్రామాణికంగా నిలిచింది. మాచర్ల, చిలకలూరిపేట వంటి గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చి పట్టణీకరణ చేయడంతో పాటు, వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో విద్యాసంస్థలు,పాఠశాలల స్థాపన ద్వారా విద్యాభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారు. బ్రహ్మానంద రెడ్డి చూపిన అభివృద్ధి బాటలోనే తామంతా నడుస్తున్నామని ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన పల్నాడు జిల్లా ఏర్పాటును వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాకారం చేశారని కాసు మహేష్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తనపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డితో పాటు పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు కాసు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని బ్రహ్మానంద రెడ్డి కి ఘన నివాళులర్పించారు.

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యకు న్యాయం జరగాలి

- తంగిరాల సౌమ్య

నందిగామ మే 20 మనసులో మాట.. నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం చర్యలు "గత వైసీపీ చీకటి పాలనలో దారుణ హత్యకు గురైన దళిత యువకుడు, డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు మా ప్రభుత్వం విశ్రమించదు. తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా సరేడ చట్టం ముందు తప్పకుండా మోకరిల్లాల్సిందే!" తంగిరాల సౌమ్య,

నందిగామ శాసనసభ్యురాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్. డ్రైవర్ సుబ్రహ్మణ్యం వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఈ అధికారిక ప్రకటన విడుదల చేయబడింది. నాటి వైసీపీ ప్రభుత్వం చేసిన కుట్రలను, దళితులపై సాగించిన అరాచకాలను ఆమె తీవ్రస్థాయిలో ఎండగట్టారు. వైసీపీ ప్రభుత్వంలో కేసు అణచివేత సాక్ష్యాల నాశనం ఆనాడు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, నాటి జగన్ రెడ్డి ప్రభుత్వం కేసును పూర్తిగా తొక్కిపెట్టిందని సౌమ్య మండిపడ్డారు. నిందితుడిని కాపాడేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేసి, సాక్ష్యాలను నాశనం చేసి, బాధిత కుటుంబాన్ని తీవ్ర మానసిక వేదనకు గురి చేశారని ఆరోపించారు. హత్యకు పాల్పడిన వారితో పాటు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసును తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

వైసీపీ దళిత విద్వేష పాలన ఒక చీకటి అధ్యాయం జగన్ రెడ్డి "నా ఎస్సీలు" అంటూ మాటల్లో తేనె కురిపించి, చేతల్లో మాత్రం ఆ వర్గాలకు తీరని అన్యాయం చేశారని తంగిరాల సౌమ్య విమర్శించారు వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన కొన్ని ఘోరాలను ఆమె ప్రస్తావిస్తూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల మళ్లింపు: దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన వేల కోట్ల రూపాయల నిధులను సొంత ప్రచార కార్యక్రమాలకు మళ్లించి దళిత జాతికి ద్రోహం చేశారని ఆరోపించారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్ అవమానం: దళితుల ఆత్మగౌరవ చిహ్నమైన అంబేద్కర్ స్టడీ సర్కిల్ పేరును మార్చి, జగన్ పేరు పెట్టుకోవడం దళిత మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు.

దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్ ఘటన: కరోనా కష్టకాలంలో కనీస రక్షణ సామగ్రి కోరినందుకు దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్‌ను అవమానాలకు గురిచేసి, తీవ్ర మానసిక వేదనకు నెట్టారని ఆరోపించారు. అక్రమ కేసులు వేధింపులు: దళితులు, మహిళలు, యువతపై అక్రమ కేసులు నమోదు చేయడం, భూకబ్జాలు మరియు దౌర్జన్యాలు చేయడం వైసీపీ పాలనలో సాధారణంగా మారిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో వేగవంతమైన న్యాయ ప్రక్రియ ప్రస్తుత తెలుగుదేశం-కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబానికి అండగా నిలిచిందని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ఈ కేసును ప్రభుత్వం అత్యంత సమగ్రంగా పరిశీలిస్తోందని, ప్రత్యేక న్యాయవాదిని నియమించి విచారణను వేగవంతం చేసిందని స్పష్టం చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడు అనంతబాబు (ూ1), సహనిందితురాలు లక్ష్మీదుర్గ (ూ2) పై క్రిమినల్ విచారణను వేగవంతం చేసి, కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చూడాలి. గత ప్రభుత్వం దాచిపెట్టిన కేసు ఫైళ్లు, కుట్రలను పూర్తిస్థాయిలో వెలికితీసి, నిందితులకు కొమ్ముకాసిన అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేదాకా, దోషులు ఎంతటి వారైనా చట్టం ముందు తప్పకుండా నిలబడాల్సిందే" అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె సుబ్రహ్మణ్యం కుటుంబానికి ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగానూ ప్రగాఢ సానుభూతిని, సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు.

అమరావతి విజన్‌కు 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' అత్యంత కీలకం

- తగ్గుతున్న జననాల రేటు రాష్ట్ర భవిష్యత్తుకు గండం

- ముగ్గురు, నలుగురు పిల్లలను కనే కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక ప్రోత్సాహకాలు

- ప్రభుత్వ నూతన జనాభా విధానంపై ప్రజలు సూచనలు, అభిప్రాయాలు అందించాలి - ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట మే 20 (మనసులో మాట): రాష్ట్రంలో క్రమంగా తగ్గుతున్న జననాల రేటును అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' (నూతన జనాభా విధానం) ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో మానవ వనరుల సంక్షోభాన్ని నివారించేందుకు మరియు సుస్థిర ప్రగతిని సాధించేందుకు ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుత జనాభా పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. 2023 లెక్కల ప్రకారం ఏడాదికి కేవలం 6.70 లక్షల మంది మాత్రమే జన్మిస్తున్నారని, సంతానోత్పత్తి రేటు (టోటల్ ఫెర్టిలిటీ రేట్ – టి ఎఫ్ ఆర్)1.5కి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సుస్థిర ప్రగతికి ఈ రేటు కనీసం 2.1 ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం 60 ఏళ్లు దాటిన వృద్ధులు 10 శాతంగా ఉండగా, 2047 నాటికి అది 23 శాతానికి చేరుకుంటుందని,యువశక్తి తగ్గితే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని హెచ్చరించారు. గతంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడుకున్నామని, కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా ఇప్పుడు జనాభాను పెంచాల్సిన అవసరం వచ్చిందని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 57 శాతం జంటలు ఒకరితోనే ఆగిపోతున్నారని, ముగ్గురు పిల్లల్ని కనే వారు కేవలం 9 శాతం మాత్రమే ఉన్నారని గణాంకాలను వివరించారు. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చి చూస్తే ఏపీతో పాటు తమిళనాడు,కర్ణాటక,కేరళలో కూడా టోటల్ ఫెర్టిలిటీ రేట్ 2.1 కంటే తక్కువగా ఉందని, అదే బీహార్‌లో 3.0, ఉత్తరప్రదేశ్‌లో 2.3గా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ అసమతుల్యత దీర్ఘకాలంలో మన మానవ వనరులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ సవాళ్లను అధిగమించేందుకే ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనే కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని వెల్లడించారు. ఇందులో భాగంగా మూడవ సంతానానికి రూ.30,000, నాల్గవ సంతానానికి రూ.40,000 కాన్పు సమయంలో అందజేస్తారని వివరించారు. ఈ విధానం ప్రస్తుతం ముసాయిదా దశలో ఉందని, నెల రోజుల పాటు ప్రజాభిప్రాయం సేకరించిన తర్వాత ప్రభుత్వం తుది మార్గదర్శకాలను విడుదల చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. 2047 నాటికి 'స్వర్ణాంధ్ర' లక్ష్యం నెరవేరాలంటే యువశక్తి అత్యంత అవసరమని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రజలంతా సహకరించి తమ అమూల్యమైన సూచనలను తెలియజేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు.

శ్రీనివాస్ కాలనీలో మున్సిపల్ పార్క్ నిర్లక్ష్యం...

- పందుల సమస్యతో ప్రజల ఇబ్బందులు

బాపట్ల మే 20 (మనసులోమాట).. బాపట్ల పట్టణంలోని స్థానిక శ్రీనివాస్ కాలనీ ఫస్ట్ లైన్‌లో పందుల సంచారం ఎక్కువవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పందులు రాకుండా బాపట్ల మున్సిపాలిటీ అధికారులు గట్టిగా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే కాలనీలో ఉన్న మున్సిపల్ పార్క్‌ను డెవలప్ చేయకుండా అలాగే వదిలేశారని, దానిని అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అపార్ట్మెంట్ కల్చర్ ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారని, కనీసం మురుగు కాలువలు కుడా సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని, స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ జోక్యం చేసుకుని కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆన్లైన్లో మందులు అమ్మకాలను నిలిపివేయాలని

మందుల షాపుల బంద్

తెనాలి మే 20 (మనసులో మాట).. అఖిలభారత కెమిస్టు అండ్ డ్రగ్గిస్టుల సంఘం(ఏ.ఐ.ఓ.సి.డి) ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ తెనాలి ఆధ్వర్యంలో పట్టణం పరిసర ప్రాంతాల్లో మెడికల్ షాపులు బంద్ నిర్వహించారు. స్థానిక నెహ్రూ రోడ్ లోని అసోసియేషన్ కార్యాలయం నుండి అసోసియేషన్ నాయకులు,సభ్యులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని ఏవో శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసితమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ వ్యాపార రంగాన్ని ప్రభావితం చేస్తున్న కీలక సమస్యలపై పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని కెమిస్లోతీవ్ర అసంతృప్తి నెలకొందని అన్నారు. అక్రమ ఈ ఫార్మసీల భారీ డిస్కౌంట్లు కారణంగా దాదాపు 5 కోట్ల మంది ఈ రంగంపై ఆధారపడిన కుటుంబాల జీవనాధారం ప్రమాదంలో పడిందని అన్నారు. దేశవ్యాప్తంగా12.40 లక్షల మెడికల్ షాపులు ఈ బందులో పాల్గొన్నాయని,ఆన్లైన్ మందుల అమ్మకాలను, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను, నకిలీ మందుల అమ్మకాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జవ్వాజి వెంకట కృష్ణారావు, కార్యదర్శి ఏ.వి. నరసింహారావు, కోశాధికారి కొత్తమాసు యజ్ఞ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు అల్లం చంద్రశేఖర్,మద్దు నాగేశ్వరరావు, ఈదర వెంకట గోపాలకృష్ణ,ఎం.యన్. వి.సత్యనారాయణ, ముప్పవరపు శ్రీధర్, కంకిపాటి రమేష్ కుమార్, ఆలపాటి కేశవ,గాదం శెట్టి నవీన్, అద్దంకి ఉదయ్ కుమార్, కూనల బాప్ లాల్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పేస్ యాప్ రద్దు చేయాలి

రేపల్లె మే 20మనసులోమాట.. ఉపాధి కూలీలుకి ఫేస్ యాప్ రద్దు చేయాలి,రెండు పూటల పనిపద్ధతి రద్దుచేయాలినీ పెనుమూడి సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగాబుధవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధికూలీలు సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన తెలియజేసి వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా రేపల్లె మండలం పెనుమూడి సచివాలయం వద్ద ఉపాధి కూలీలు సమస్యలపై సచివాలయ అడ్మిన్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి గ్రామీణ ప్రాంతాల్లో వేసవికాలం పనులులేక కుటుంబాలు గడవక వ్యవసాయకూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు,కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి పథకాన్ని పేరు మార్చి 125 రోజులు పని కల్పిస్తామని అనేక ప్రకటనలు ఇచ్చి గతంలో ఉన్న అనేక నిబంధనలో మార్పులు చేసి రెండు పూట్లా పేస్ యాప్ ఫోటోల పద్ధతి తీసుకురావడం ద్వారా అనేక చోట్ల పనిచేసినప్పటికీ సరైన సమయంలో ఫోటోలు అప్లోడ్ కాక వ్యవసాయ కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,తక్షణం రెండు పూట్ల ఫోటో పద్ధతిని రద్దుచేయాలి అని డిమాండ్ చేశారు,ఉపాధిహామీకి మన రాష్ట్రానికి 10వేల కోట్లు కేంద్రంనిధులు కేటాయించాలి,సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి,మంచినీళ్ళు, మజ్జిగ సౌకర్యం కల్పించాలి,30 రోజులుపని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, ప్రతిగ్రూప్ కి టెంట్, మెడికల్ కిట్ ఇవ్వాలి, ఉపాధి వేతనదారులు ప్రమాదంలో మరణిస్తే 10లక్షలు ఎక్స్రేసియా ఇవ్వాలి, కుటుంబానికి 200 రోజులు పని,రోజుకి రూ700/–లు వేతనం ఇవ్వాలి. అవినీతిని అరికట్టాలి, పని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నవారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి,పాత బకాయిలు,పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పెనుమూడి గ్రామ పరిధిలో ఉపాధి వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు నాయకులు ఎం.రామారావు,కే. రాంబాబు,వీ.లెనిన్, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ పథకానికి 10వేల కోట్లు నిధులు కేటాయించాలి

తెనాలి మే 20(మనసులో మాట).. ఉపాధి హామీకి మన రాష్ట్రానికి పదివేల కోట్లు నిధులు కేటాయించాలని,ఫేస్ యాప్ రద్దు చేయాలని రెండు పూటలా పని పద్ధతి రద్దు చేయాలని కోరుతూ బుధవారం గుడివాడ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సచివాలయ కార్యదర్శి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి.బి.జి.రాంజీ చట్టాన్ని తీసుకొచ్చి జూన్ 1 నుండి అమలు చేయటానికి నోటిఫై చేసిందని ఆయన తెలిపారు. గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు పదివేల 648 కోట్లు కేటాయించారని,కానీ ఈ సంవత్సరం ఎనిమిది వందల ముప్పై ఏడు కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారన్నారు. గతంలో జిల్లాకు లక్ష కుటుంబాలకు పని కల్పిస్తే ఈ ఏడాది కేవలం 9,461 కుటుంబాలకు మాత్రమే పని కల్పించారన్నారు. దీనితో పనులు లేక వ్యవసాయ కార్మికులు పేద రైతులు కౌలు రైతులు,అనేక ఇబ్బందులు పడవలసి వస్తుందని తెలిపారు. ఫేస్ యాప్ వలన నెట్ అందుబాటులో లేక ఫేస్ మ్యాచ్ కాక కొంతమంది తిరిగి వెనక్కి వెళ్ళవలసి వస్తుందని అన్నారు. పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ద్రోహి జగన్ రెడ్డి: కన్న

సత్తెనపల్లి మే 20 (మనసులో మాట).. దళితు ద్రోహి జగన్మోహన్ రెడ్డని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం సత్తెనపల్లి పట్టణం 16వ వార్డులో వీధి సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకర్ సంస్మరణ సభ కార్యక్రమం లో పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి రౌడీ మూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నాయి. నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ నమ్మించి గొంతుకోస్తున్న జగన్ రెడ్డి దళితుల గొంతు కోస్తున్నరన్నారు జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో 200 మందికి పైగా దళితులను దారుణంగా హతమార్చారని , జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ అచ్చెన్న ఘటనలే చెప్తాయి అన్నారు. జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించిందన్నారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.27,000కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.5,000 కోట్లు మొత్తం రూ.33వేల కోట్లను దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారు. దీంతో లక్షలాదిమంది దళిత సోదరులు కోట్లాది రూపాయల బ్యాంకు సబ్సిడీ లోన్లు కోల్పోయారనీ తెలిపారు. జగన్ రెడ్డి తన హయాంలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన నిందితుడు అనంతబాబుపై కఠిన చర్యలు తీసుకోలేదు. నేరస్తుడిగా అభియోగాలు మోపుతున్న నిందితుడ్ని జగన్ రెడ్డి వెంటేసుకుని తిరుగుతున్నాడన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ కూరగాయల సాగును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

తెనాలి మే20(మనసులో మాట).. స్థానిక ఉడా కాలనీ లోని పురపాలక సంఘ సేంద్రియ కూరగాయల సాగు కేంద్రాని బుధవారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పరిశీలించారు. ఏ ఏ రకాల కూరగాయలు సాగు చేస్తున్నది, పండ్ల మొక్కల పెంపకం గురించి సిబ్బంది నీ అడిగి తెలుసుకున్నారు. మొక్కలకు వేసే సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలు ఎండిపోకుండా సకాలంలో నీటిని పెట్టాలని సూచించారు. ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ధారా రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధిలో

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి
- ఘనంగా ప్రకాశం పంతులు వర్ధంతి
- పాల్గొన్న ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, విజయ్ కుమార్ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఒంగోలు మే 20(మనసులో మాట).. ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి పోరాట స్ఫూర్తిని, త్యాగాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు గారి వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఒంగోలు కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఇంచార్జి జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, బి.ఎన్. విజయకుమార్, ఎపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసీసీ బ్యాంక్ చైర్మన్ డా కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మార్కెటింగ్ యార్డు చైర్మన్ వెంకటరావులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటం కోసం త్యాగం చేసిన వ్యక్తి టంగుటూరి పంతులు గారని, వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారు ప్రకాశం జిల్లా వినోద రాయుని పాలెం లో జన్మించడం, జాతికి చేసిన సేవలకు గుర్తుగా వారి పేరున ప్రకాశం జిల్లా ఏర్పడం జరిగిందన్నారు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందారన్నారు. ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి పోరాట స్ఫూర్తిని, త్యాగాలను ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీధర్ రెడ్డి, ఒంగోలు ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా వెంకటేశ్వర రావు, మెప్మా పిడి విజయలక్ష్మి, తహసీల్దార్ మధుసూదన్ రావు, టంగుటూరి ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్ కుమార్, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచ రక్తపోటుపై అవగాహన నిర్వహించిన జిల్లా పోలీసులు

ఒంగోలు మే 20(మనసులో మాట).. ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌తో పాటు పలు పోలీస్ స్టేషన్లలో పోలీస్ అధికారులు, సిబ్బందికి హైపర్ టెన్షన్ (ప్రపంచ రక్తపోటు దినోత్సవం)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు తెలియచేసారు.

ఒంగోలు ఏఆర్ డీఎస్పీ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా, మెడిటేషన్ మానసిక ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రత, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

ఒంగోలులో హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ శ్రీరామచంద్ర మిషన్‌కు చెందిన భాస్కర్ రెడ్డి మరియు ఏ. విజయ లక్ష్మి గార్లు మాట్లాడుతూ హృదయంపై ధ్యానం చేయడం ద్వారా మానసిక, శారీరక, భావోద్వేగ మరియు ఆధ్యాత్మిక పరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు, సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని ధ్యానం పెంపొందిస్తుందని పేర్కొన్నారు. అలాగే మంచి నిద్ర, సానుకూల ఆలోచనా విధానం, ప్రశాంతమైన మనసు మరియు సంకల్పశక్తి పెంపొందించుకోవడంలో మెడిటేషన్ ఎంతో ఉపయోగకరమని వివరించారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, సమతుల ఆహారం తీసుకోవడం, నిత్య వ్యాయామం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించవచ్చన్నారు.

అలాగే, పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని మానసిక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యకర జీవనశైలి ద్వారా గుండె సంబంధిత వ్యాధులను దూరం చేసుకోవచ్చని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు ప్రసాద్, మాల్యాద్రి, తిరుపతి స్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

దళితులపై జరిగిన దాడులకు వైసీపీ మూల్యం చెల్లించాలి - తూనుగుంట్ల సాయిబాబా

భట్టిప్రోలు మే 20 మనసులో మాట.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శితో సాయిబాబా డిమాండ్ చేశారు. ఎస్సీ నాయకులతో దళితులపై జరిగిన అమానుష ఘటనకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేర భట్టిప్రోలు బాలశౌరి కాలనీలో అక్కడి వాసులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సాయిబాబా మాట్లాడుతూ జగన్ పాలనలో దళితులపై జరిగిన దాడులు,హత్యలు, అక్రమ కేసులు, అవమానాలపై తీవ్రంగా ఖండించాలన్నారు. సమావేశానికి ముందు బాధితుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. "దళితులకు నరకయాతన"గా మారిన గత వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సాయిబాబా పిలుపునిచ్చారు. "మా ఎస్సీలు,మా ఎస్టీలు,మా బీసీలు" అంటూ అధికారంలోకి వచ్చిన జగన్,అదే వర్గాల ప్రజలపై అణచివేతకు పాల్పడ్డారని విమర్శించారు. జగన్ పాలనలో 200 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారని, రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని తెలిపారు. డాక్టర్ సుధాకర్ ఘటన,డ్రైవర్ సుబ్రహ్మణ్యం ఘటన, వంటివి జగన్ ప్రభుత్వంలో దళితుల పరిస్థితికి నిదర్శనమని అన్నారు. డాక్టర్ సుధాకర్‌ను రోడ్డుపై అవమానకరంగా లాక్కెళ్లడం,డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని అనుమానాస్పద పరిస్థితుల్లో కోల్పోవడం వంటి ఘటనలు దళిత సమాజాన్ని తీవ్రంగా కలచివేశాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎడ్ల జయసీల రావు,కనపర్తి సుందరరావు,దొక్కు శ్రీనివాసరావు, ఆ దిన బసవ పున్నయ్య, యార్లగడ్డ పాండురంగారావు, కంభం సుధీర్, సువ్వ బాబురావు,కుంచే వెంకటేశ్వరరావు, దళిత నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

చేజెర్ల నారాయణ రెడ్డి పుత్ర వియోగం బాధాకరం

మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

బాపట్ల మే 20 మనసులో మాట: బాపట్ల పట్టణం లో జరిగిన ప్రముఖ రాజకీయ నాయకులు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు రేపల్లె నియోజకవర్గ పరిశీలకులు చేజెర్ల నారాయణ రెడ్డి కుమారుడు స్వర్గీయ విష్ణువర్ధన్ రెడ్డి పెద్ద ఖర్మ కార్యక్రమం లో పాల్గొని స్వర్గీయ విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, వైసీపీ బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు మరుప్రోలు ఏడుకొండల రెడ్డి, వైసీపీ పిట్టలవాని పాలెం మండల పార్టీ అధ్యక్షులు ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి, దమ్మన వారిపాలెం మాజీ సర్పంచ్ ప్రసాద్ గౌడ్, బాపట్ల మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు వడ్డేముక్కల రవి తేజ, పిట్టలవాని పాలెం మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు షేక్ మౌలాలి, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

బీసీ బహిరంగ సభను జయప్రదం చేయండి

నందిగామ మే 20 మనసులో మాట.. విజయవాడలో జూన్ మూడో తారీకు ఉదయం 10 గంటలకు జరగనున్న బహిరంగ సభ విజయవంతం చేయాలని నందిగామలో బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాసరావు ఈ విధంగా మాట్లాడారు. బహుజన ఐక్యత సమాన హక్కుల దిశగా సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్న ప్రతి వర్గం కదిలి రండి బీసీలు ఎస్సీలు, ఎస్టీలు ముస్లిం క్రిస్టియన్ మైనార్టీలు అందరూ కలిసి ముందుకు రావాల్సిన సమయం ఇదిఅని ఎందుకు పనికిరాని విధంగా చట్టసభల్లోకి రానివ్వకుండా ప్రత్యేకమైన కోటలివ్వకుండా కులగనన జరపకుండా ఎంతో అన్యాయం చేస్తుంది అనేది అందరికీ తెలిసిన విషయమే ఇప్పుడు ప్రస్తుతం బీసీల నాయకులందరూ ఒక వేదిక గావస్తున్నారు అనిఅన్నారు. నందిగామ పట్టణంలో ఆర్ అండ్బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్నటువంటి మిలట్రీ భవన్లో జరిగిన ఈ కార్యక్రమం లో పొట్లూరు దేవి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు (నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్), పివి రమణయ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ చైతన్య వేదిక, ఎడవల్లి ప్రసాద్ బాబు, తుమ్మల అనిత, నూకపోగు జ్యోతి,శిరీష కురగంటి హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగింది.

ట్రాఫిక్ రూల్స్ వర్తించని కారంపూడి పట్టణం... పోలీస్ శాఖ నిస్తేజం

మార్జిన్ దాటి రోడ్డుపైన చిరువ్యాపారుల బండ్లు - నడిరోడ్డుపై ఆర్టీసీ బస్సుల వింత పోకడ - ట్రాఫిక్ అస్తవ్యస్తం

కారంపూడి, మే 20,(పల్నాడు జిల్లా) మనసులో మాట : మండల కేంద్రమైన కారంపూడి లో రోజు, రోజుకి క్షీణిస్తున్న ట్రాఫిక్ రూల్స్, రోడ్డు మార్జిన్ దాటి రోడ్డుపైకి వస్తున్న చిరు వ్యాపారుల తోపుడు బండ్లు, ప్రయాణికులను దించే నిమిత్తం నడిరోడ్డుపై ఆర్టీసీ వారు బస్సులు నిలపటం వలన, కనీసం ద్విచక్ర వాహనాలు, పాదచారులు నడవటానికి కూడా అవకాశం లేనంతగా ట్రాఫిక్ జామ్ అవుతున్న, కనీసం ఆ ప్రాంతంలో కనిపించని పోలీస్ శాఖ వారు. అసలే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ట్రాఫిక్ కంట్రోల్ చేస్తున్న పోలీస్ శాఖ వారు కూడా ఎండ వేడిమికి తట్టుకోనలేక ప్రక్కకు వెళ్లగానే, కనీసం ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందనే ఆలోచన కూడా లేకుండా ఆర్టీసీ బస్సు వారు ప్రయాణికులను దించే నిమిత్తం చిరువ్యాపారుల తోపుడు బండ్ల వద్దకు వచ్చి, ఆ బండ్లకు ఎదురుగా బస్సులు ఆపడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయంకలుగుతుందని ప్రయాణికులు ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పోలీస్ శాఖ వారు చిరువ్యాపారులను రోడ్డు మార్జిన్ దాటి రావద్దని ఎన్నిసార్లు హెచ్చరించిన,వారి హెచ్చరికను ఖాతరు చేయక, ఒకరిని చూసి ఒకరు మార్జిన్ దాటి రోడ్డు పైకి రావడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని, ఆర్టీసీ బస్సు వారు నాగులేరు బ్రిడ్జ్ దాటిన తర్వాత ప్రయాణికులను దించుకోవాలని,సెంటర్లో బస్సులు ఆపు వద్దని చేసిన

పోలీసు వారి హెచ్చరికను, వ్యాపారులు కానీ, అటు ఆర్టిసి బస్సు వారు కానీ ఖాతరు చేయకుండా, ప్రతిరోజు సెంటర్లో ట్రాఫిక్ అంతరాయం కల్పిస్తూనే ఉన్నారని, ట్రాఫిక్ కంట్రోల్ చేసే పోలీసు వారు చెప్తున్నారు. ప్రస్తుతం బస్టాండ్కు వెళ్లేం దుకు అక్కడ ఉన్న అపార్ట్మెంట్ల వారు, ఆఫీసులు పెట్టుకుని తమ కార్యకలాపాలు నడుపుకునేవారు, షాపులు పెట్టుకుని వ్యాపారం చేసుకునేవారు అందరూ కలసి చందాల ద్వారా విశాలమైన సిమెంట్ రోడ్డును నిర్మించుకోవడం జరిగింది. ఒకప్పుడు బస్టాండ్ కి వెళ్లే దారి బాగోలేదు నాగులేరు బ్రిడ్జి వద్ద బస్సులను ఆపి ప్రయాణికులు దించే వారని, బస్టాండ్ దారి ప్రస్తుతం చాలా బాగున్నందున బస్టాండ్ లోకి వెళ్ళమని చెప్తున్నా, పోలీస్ శాఖ వారి మాటలను ఖాతరు చేయక కారంపూడి పట్టణంలో తరచుగా ట్రాఫిక్ అంతరాయం కల్పిస్తున్న, ఆర్టీసీ డ్రైవర్ల పై చర్యలు తీసుకొని బస్సులు బస్టాండ్ లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు పోలీస్ శాఖ వారిని కోరుతున్నారు. అలాగే చిరు వ్యాపారులు రోడ్డు ప్రక్కన తమ బండ్లను పెట్టుకున్నందుకు వాటి వెనుక ఉన్న షాపుల యజమానులు, తమకు సంబంధంలేని స్థలంలో బండ్లు పెట్టుకున్నందుకు లక్షల కొద్ది అద్దెలు వసూలు చేస్తున్నారని మా బాధలో ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని చిరు వ్యాపారులు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలాలకు ఎవరో అద్దెలు వసూలు చేయటం ఏమిటని పట్టణ ప్రజలు కూడా విమర్శిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా పోలీస్ శాఖ వారు, ఆర్ అండ్ బి అధికారులు, కారంపూడి గ్రామ పంచాయతీ వారు సరైన చర్యలు తీసుకొని, ట్రాఫిక్ నిత్యం అంతరాయం జరగకుండా ఆర్టీసీ బస్సులను బస్టాండ్ లోకి పంపిస్తూ, సెంటర్లో ట్రాఫిక్ అవరోధాలను తొలగించవలసిందిగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

ఉపాధి కూలీలుకి ఫేస్ యాప్ రద్దు చేయాలి

కొల్లూరు మే 20(మనసులో మాట): కొల్లూరు మండలంలోని పోతర్లంక అనంతవరం, కిష్కిందపాలెం , క్రాప, మొసలిపాడు సచివాలయాలు వద్ద ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ కార్మికుల సమస్యలపై వినతి పత్రాలను అందజేసినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు అన్నారు. బుధవారం జువ్వల పాలెం సచివాలయం వద్ద సుబ్బారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేసవికాలం పనులులేక కుటుంబాలు గడవక వ్యవసాయ కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి పథకాన్ని

పేరు మార్చి 125 రోజులు పని కల్పిస్తామని అనేక ప్రకటనలు ఇచ్చి గతంలో ఉన్న అనేక నిబంధనలో మార్పులు చేసి రెండు పూట్ల ఫేస్ యాప్ ఫోటోల పద్ధతి తీసుకురావడం ద్వారా అనేక చోట్ల పనిచేసినప్పటికీ సరైన సమయంలో ఫోటోలు అప్లోడ్ కాక వ్యవసాయ కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్రాప గ్రామంలో ఉదయం 6 గంటలకు పనికి వెళ్తే మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున తక్షణం రెండు పూట్ల ఫోటో పద్ధతిని రద్దుచేయాలి అని డిమాండ్ చేశారు.ఉపాధి హామీకి మన రాష్ట్రానికి 10వేల కోట్లు కేంద్రం నిధులు కేటాయించాలన్నారు.

మంచినీళ్ళు, మజ్జిగ సౌకర్యం కల్పించాలన్నారు. 30 రోజులుపని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, ప్రతిగ్రూప్ కి టెంట్, మెడికల్ కిట్ ఇవ్వాలి,ఉపాధి వేతనదారులు ప్రమాదంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి,కుటుంబానికి 200 రోజులు పని,రోజుకి రూ700/-లు వేతనం ఇవ్వాలన్నారు.అవినీతిని అరికట్టాలి, పని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నవారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలని,పాత బకాయిలు,పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని అన్నారు.

విద్యార్థులు కోచింగ్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలి..

వినుకొండ,మే 20 (మనసులో మాట).. జడ్పీ హైస్కూల్ ఎన్ఎస్పి కాలనీ నందు జరుగుతున్న బాల్ బ్యాడ్మింటన్ బాలికల రెసిడెన్షియల్ సమ్మర్ కోచింగ్ క్యాంపునకు పల్నాడు జిల్లా డీఎస్డీవో పి నర్సింహారెడ్డి సందర్శించారు. మే ఒకటవ తేదీ నుండి 31 వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు ఇంచార్జి కోచ్ ఆర్. రాధాకృష్ణమూర్తి తెలిపారు ఈ సందర్భంగా డి ఎస్ డి ఓ ప్లేయర్స్ కు సూచనలు సలహాలు ఇచ్చారు. కోచింగ్ క్యాంపుకు సంబంధించి ప్లేయర్స్ కు చక్కటి సదుపాయాలు ఉన్నాయని ఈ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకొని వచ్చే విద్యా సంవత్సరంలో జరిగే జిల్లా రాష్ట్ర జాతీయ పోటీల ఎంపికలలో చక్కగా రాణించాలని ఆయన తెలిపారు. ఈ

సందర్భంగా కోచింగ్ క్యాంపులో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున క్రీడా సామాగ్రి మరియు పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించారు.

టిడిపి వచ్చాక జరిగిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా?

- వైసిపి హయాంలోనే మంగళగిరి అభివృద్ధి
- రోడ్లను బ్లాక్ చేసి ట్రాఫిక్ సమస్యను సృష్టించారు.
- నియోజకవర్గంలో అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- హైకోర్టు అడ్వకేట్ వైయస్ఆర్సీపీ నాయకులు కొసనం శ్రీనివాసరావు

మంగళగిరి మే 20 (మనసులో మాట).. అంకెల గారడీ తప్ప తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదని హైకోర్టు అడ్వకేట్ వైఎస్ఆర్సిపి నాయకులు కొసనం శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం ఉదయం ఆయన మంగళగిరి ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొసనం శ్రీనివాసరావు మాట్లాడుతూ, మంగళగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేసింది ఏమీ లేదని విమర్శించారు. చినకాకానిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతోందని అది మినహా ఏమి జరగటం లేదని ఆరోపించారు. అది కూడా నిర్మాణ దశలో ఉందని తెలిపారు. అభివృద్ధిని చూసి వైఎస్ఆర్సిపి భయపడుతోంది అంటూ టిడిపి నేతలు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో తాడేపల్లి, దుగ్గిరాల, మంగళగిరి మండలాల్లో జరిగిన అభివృద్ధి ఏమిటి అనే దానిపై శ్వేత పత్రం విడుదల చేయగలరా అంటూ ప్రశ్నించారు.



మంగళగిరి పట్టణంలో గౌతమ బుద్ధ రోడ్డు ను విస్తరించారని,ఆత్మకూరు వడ్డేశ్వరం రహదారులను నిర్మించారని తెలిపారు. కాజ గ్రామంలో సిమెంట్ రోడ్డును, కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరిపారని తెలిపారు. మంగళగిరిలో స్విమ్మింగ్ పూల్, ప్రగడ కోటయ్య భవన్ నిర్మాణం జరిపారని తెలిపారు. ఇప్పటం రోడ్డు నిర్మాణం పూర్తి చేశారని గుర్తు చేశారు. నేతన్న సర్కిల్ నిర్మాణం, మగ్గాల షెడ్లు నిర్మాణం పూర్తి చేసినట్టు తెలిపారు. మంగళగిరి ఎర్రబాలెం, బేతపూడి, నవులూరు గ్రామాల్లో సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు నిర్మాణం జరిగాయని పేర్కొన్నారు. ఇవన్నీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో జరిగాయని పేర్కొన్నారు. అదేమిటంటే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారని అసలు ఆదర్శ నియోజకవర్గ రూపురేఖలు మారటానికి మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్ చేసింది ఏమిటో చెప్పాలని అన్నారు. ఉపాధి అవకాశాలు కల్పనకు రాష్ట్ర స్థాయిలో ఎన్ని కంపెనీలను ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. కేవలం అసత్య ప్రచారం తో టిడిపి మంగళగిరిలో గెలుపొందిందని పేర్కొన్నారు. నారా లోకేష్ ను ప్రజలు గెలిపిస్తే మంగళగిరి నియోజకవర్గంలో ఎవరికి కనిపించే పరిస్థితి లేదని విమర్శించారు. అదేమిటంటే చేనేత సామాజిక వర్గానికి పదవులు కేటాయించామని అంటున్నారని నిర్ణయాలు తీసుకునే అధికారం, ప్రజలకు పనులు చేయించే అవకాశం ఎవరికీ ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రజలు నారా లోకేష్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆయన పరిపాలనను పీఏల చేతికి అప్పగించారని ఆరోపించారు. వైఎస్ఆర్సిపి నేతలు అసంతృప్తిగా ఉన్నారని అంటున్నారని అన్నారు. పిఏలకు తెలియకుండా ఏ పని జరగదు కాబట్టి టిడిపి నేతల్లోనే అసంతృప్తి ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో నారా లోకేష్ గెలుస్తాడో లేదో చెప్పే పరిస్థితి లేదని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ పరిస్థితుల దృష్ట్యా టిడిపి నేతలు కంగారు పడుతున్నారని అన్నారు. వైసిపి నేతలకు కంగారు పడాల్సిన అవసరం, కుట్రలు, కుయుక్తులు పన్నాల్సిన అవసరం ఏముంటుందని అన్నారు. వైసిపి నేతల మధ్య అంతర్గత కలహాలు ఏ మాత్రం లేవని, అంతా సఖ్యత తో ఉన్నారని పేర్కొన్నారు. పదవులు మొత్తం టిడిపి నేతలు అనుభవిస్తూ, జనసేన బిజెపి నేతలకు మొండి చేయి ప్రదర్శిస్తుంటే కూటమిలోని అంతర్గత కలహాలు ఉన్నాయని, తెలిపారు. పైగా వైసీపీలో కలహాలు ఉన్నాయనటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గత వైసిపి హయాంలో చేనేతల సౌకర్యార్థం మంగళగిరిలో చేనేత బజార్ నిర్మిస్తే నేటికీ షాపులను కేటాయించలేదని ఆరోపించారు. చేనేతలను రాజకీయంగా అణగ ద్రొక్కటమే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక మంగళగిరిలో రోడ్లను బ్లాక్ చేసి ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్నారని విమర్శించారు. దేవస్థానం రోడ్డు, అంబేద్కర్ సర్కిల్ రోడ్డు, బస్టాండ్ రోడ్డు లను బ్లాక్ చేసి ట్రాఫిక్ మొత్తం ఒక చోట చేరేలా చేయటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మంగళగిరిలో జర్నలిస్టులకు స్థలాలను కేటాయిస్తామని చెప్పి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఆ హామీని విస్మరించారని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో వైఎస్ఆర్సిపి పై విమర్శలు చేయటం మానుకోవాలని హితవు పలికారు

ప్రకాశం పంతులుకి ఘన నివాళులర్పించిన చీఫ్ విప్ జీవీ

వినుకొండ,మే 20 (మనసులో మాట).. పట్టణం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు గారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశానికి మరియు రాష్ట్రానికి ఆయన చేసిన అసమాన సేవలను, త్యాగాలను చీఫ్ విప్ స్మరించుకున్నారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో మెడికల్ దుకాణదారుల బంద్ సంపూర్ణం

కొల్లూరు మే 20(మనసులో మాట): మెడికల్ దుకాణదారుల డిమాండ్లు సాధన కోసం బుధవారం కొల్లూరులో మెడికల్ షాపులను మూసివేశారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆన్లైన్లో ముందు అమ్మకాలు నిలుపుదల కార్పోరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ల నిలిపివేత నకిలీ ముందు అమ్మకాన్ని నివారించడానికి ఈ బంద్ ను నిర్వహించారన్నారు. నకిలీ మందుల ను నివారించాలని రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ అందజేతలో జి సూర్యనారాయణ, సుగ్గుల రత్న నిహారిక, తదితరు లు ఉన్నారు.

నకరికల్లు మండలం జర్నలిస్టుల ఆధ్వర్యంలో

చలివేంద్రం ప్రారంభం

నకరికల్లు మే 20, మనసులో మాట.. భానుడి భగభగలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నకరికల్లు మండల జర్నలిస్టులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీవో కాశయ్య, ఎస్సై కె. సతీష్ ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు జర్నలిస్టులు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఎండల సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శశికళ, పిఎస్ అప్పారావు, సీనియర్ జర్నలిస్టులు మెట్రో శ్యామ్ పలువురు మీడియా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

హైబ్రిడ్ మోడ్‌లో టీడీపీ మహానాడు-2026

శ్రేణులు సమాయత్తం కావాలి - ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

క్లస్టర్ ఇంచార్జిల సమావేశం నిర్వహించిన జీవీ - సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ జివి

వినుకొండ,మే 20,(మనసులో మాట).. తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి ఆదర్శాలతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ ఔన్నత్యాన్ని చాటేలా, అధినేత నారా చంద్రబాబు నాయుడు వార్ధక్యకత్వంలో 'మహానాడు-2026'ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గంలోని క్లస్టర్ల ఇంచార్జిలతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయంగా పశ్చిమాసియా (మిడిల్ ఈస్ట్) లో నెలకొన్న యుద్ధ వాతావరణం, చమురు సంక్షోభం, ఇంధన పొదుపు చర్యలు మరియు ప్రభుత్వ పొదుపు వ్యూహాలలో భాగంగా ఈసారి మహానాడును నెల్లూరులో కాకుండా, ఈ నెల 27, 28 తేదీలలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో భౌతికంగా (ఫిజికల్) మరియు వర్చువల్ విధానంలో కలిపి 'హైబ్రిడ్ మోడ్' లో నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మహానాడు సభలో సీనియర్ నేత యనమల రామకృష్ణుడు నేతృత్వంలోని కమిటీ రూపొందించిన ఎన్టీఆర్ జయంతి ప్రత్యేక తీర్మానం, సూపర్ సిక్స్ పథకాల ప్రగతి, కేంద్ర సహకారం, యువతకు ఉపాధి, ప్రతిపక్షాల తీరును ఎండగట్టడం వంటి దాదాపు 20 కీలక తీర్మానాలపై సుదీర్ఘంగా చర్చించి ఆమోదించనున్నట్లు పేర్కొన్నారు.

పార్టీకి అసలైన ప్రాణం కార్యకర్తలేనని స్పష్టం చేస్తూ, సాంకేతికతను జోడించి వినూత్నంగా జరగబోయే ఈ డిజిటల్ మహానాడును విజయవంతం చేసేందుకు వినుకొండ నియోజకవర్గంలోని అన్ని క్లస్టర్ల ఇంచార్జిలు వెంటనే రంగంలోకి దిగాలని జీవీ ఆంజనేయులు ఆదేశించారు. ప్రతి సమూహం (క్లస్టర్) పరిధిలోని ప్రధాన సమన్వయకర్త పేరు, మొబైల్ నంబర్ మరియు వర్చువల్ ప్రసార బాధ్యతలు చూసే ఇద్దరు సాంకేతిక నిపుణుల వివరాలను తక్షణమే నమోదు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కార్యకర్తల కోసం ఎల్ఈడీ స్క్రీన్స్, హైస్పీడ్ ఇంటర్నెట్, క్వాలిటీ మైక్ సిస్టమ్‌తో పాటు సభా ప్రాంగణాల్లో ఏసీ వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ మరియు మధ్యాహ్న భోజన సౌకర్యాలు లోపం లేకుండా ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులను ఆదేశించారు. యువనేత నారా లోకేష్ గారి సమర్థవంతమైన నాయకత్వంలో భవిష్యత్తు తరాలకు దిశానిర్దేశం చేసేలా ఈ సమావేశాలు సాగుతాయని భరోసా ఇచ్చారు.

గత సాధారణ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి పోరాడిన శ్రేణుల ఐక్యతను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పునరావృతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చీఫ్ విప్ గుర్తుచేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలోని మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇగోలు, చిన్నపాటి విభేదాలకు తావివ్వకుండా, పూర్తి సమన్వయంతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థి ఏ పార్టీ వారైనా సరే సొంత అభ్యర్థిగా భావించి ఓట్ల బదిలీ జరిగేలా కష్టపడాలని, రాబోయే స్థానిక పోరులో అఖండ విజయమే లక్ష్యంగా మహానాడు వేదిక ద్వారా కార్యాచరణ ఖరారు కానుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన పెన్షన్ల పంపిణీని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని మరియు సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ వివరించి, క్షేత్రస్థాయిలో కూటమి బంధాన్ని మరింత పటిష్టం చేసేలా మహానాడు ద్వారా కార్యకర్తలను చైతన్యపరచాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణలో

నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ కృషి అభినందనీయం

- మంత్రి వై. సత్యకుమార్ యాదవ్

బాపట్ల మే 20 మనసులో మాట : దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణే ధ్యేయంగా నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ (ఎన్‌డబ్ల్యూసీ) సాగిస్తున్న అంకితభావంతో కూడిన సామాజిక కృషి నిజంగా అభినందనీయమని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. చీరాల పర్యటనలో ఉన్న మంత్రిని నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ బాపట్ల జిల్లా ప్రతినిధుల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా పరిధిలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, పచ్చదనం పెంపొందించడం కోసం కౌన్సిల్ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను, భవిష్యత్తు కార్యాచరణను ప్రతినిధులు ఆయనకు సుదీర్ఘంగా వివరించారు.

సభ్యుల వివరణపై సానుకూలంగా స్పందించిన మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ప్రకృతిని కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యతని పేర్కొన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'క్లీన్ ఇండియా - గ్రీన్ ఇండియా' లక్ష్య సాధనలోనూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గ్రీన్ ఆంధ్రప్రదేశ్' మిషన్‌లోనూ ఎన్‌డబ్ల్యూసీ భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమన్నారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి శ్రీ భూపేంద్ర యాదవ్ సూచనలతో, జాతీయ చైర్మన్ రాహుల్ ద్వివేది, రాష్ట్ర చైర్మన్ అంబటి నవకుమార్ సారథ్యంలో సంస్థ దేశవ్యాప్తంగా చేస్తున్న పనులు పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ఎంతో దోహదపడతాయని కొనియాడారు. నేటి మొక్కలే రేపటి మహా వృక్షాలు అవుతాయని, భావితరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఇదే వేదికపై నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ బాపట్ల జిల్లా నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన స్థానిక భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవల వెంకటేశ్వర్లును మంత్రి వై. సత్యకుమార్ యాదవ్ దుశ్శాలువాతో సత్కరించి, ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఆయన నాయకత్వంలో జిల్లా అంతటా పర్యావరణ చైతన్యం వెల్లివిరియాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు ముమ్మరంగా సాగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారే వరకు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా బాధ్యతాయుతంగా తీసుకోవాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం సంస్థ చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి ప్రభుత్వం తరపున మరియు వ్యక్తిగతంగా తమ వంతు పూర్తిస్థాయి సహకారం, మద్దతు ఎల్లప్పుడూ ఉంటాయని మంత్రి ఈ సందర్భంగా గట్టి హామీ ఇచ్చారు.

అనంతరం నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ప్రతినిధులు మంత్రి వై. సత్యకుమార్ యాదవ్‌ను నూతన వస్త్రంతో ఘనంగా సన్మానించి, పర్యావరణానికి ప్రతీకగా ఒక చక్కటి మొక్కను జ్ఞాపికగా అందజేశారు. ఈ పర్యావరణ అవగాహన సదస్సు మరియు మర్యాదపూర్వక సమావేశంలో ఎన్‌డబ్ల్యూసీ బాపట్ల జిల్లా సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు జి.వి.ఎల్. మోహన్ గౌడ్, సీనియర్ ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, చిలక సురేంద్ర బాబు, తడికమళ్ళ నాగేంద్ర ప్రసాద్, రోజు సంస్థ ప్రతినిధి ఆర్. ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. తమ విన్నపానికి ఎంతో సానుకూలంగా స్పందించి, పర్యావరణ కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినందుకు కమిటీ సభ్యులు వైద్య విద్యాశాఖ మంత్రి వై . సత్య కుమార్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇంధన పొదుపులో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వినూత్న అడుగు

బాపట్ల మే 20 మనసులో మాట: దేశంలో ఇంధన పొదుపును ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపునకు బాపట్ల , ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మద్దతుగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలనే అవగాహన కల్పిస్తూ... ఆయన ఈరోజు నియోజకవర్గంలో నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాలకు స్వయంగా ఎలక్ట్రిక్ స్కూటర్ పై ప్రయాణించారు. సమాజంలో మార్పు కోసం ఒక ప్రజాప్రతినిధిగా ఆయన చూపిన ఈ చొరవ, ఆదర్శవంతమైన నడక అందరినీ ఆకట్టుకుంటోంది.

డయాగ్నోస్టిక్స్ బ్లడ్ టెస్ట్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల మే 20 మనసులో మాట: బాపట్ల నియోజకవర్గం కార్లపాలెం దాస్ నగర్ మెయిన్ రోడ్డులో మాజీ జడ్పీటీసీ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంపుల కన్నయ్య కుమారుడు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రవీణ్ డయాగ్నోస్టిక్స్ బ్లడ్ టెస్ట్ సెంటర్ ను ఈరోజు మన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపికి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దొడ్డా వేణు పార్థవాదేహానికి నివాళులర్పించిన ఎంఎల్‌సి మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట రూరల్ మే 20 మనసులో మాట.. చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామ వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొడ్డా వేణు కిషోర్ గారి సతీమణి దేవి గారు గత రాత్రి గుండెపోటుతో స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ జాలాది సుబ్బారావు ఈ కార్యక్రమంలో వారివెంట లిదొడ్డాకృష్ణమూర్తి గుదే వెంకటరావు ప్రత్తిపాటి నాగభూషణం వజ్జా సుబ్బయ్య ,గడిపూడి దశరథ రామయ్య ,హిదాయితుల్లా , బషీర్ ,రబ్బానీ తదితరులున్నారు

7 రోజుల పాటు వడగాలుల తీవ్రత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మధ్యాహ్న వేళల్లో అవసరమైన మేరకు మాత్రమె బయటకు రావలెను

వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించండి - కమీషనర్ జి.రఘునాథ రెడ్డి

బాపట్ల మే 20 మనసులో మాట : బాపట్ల పురపాలక సంఘ పరిధిలో రాబోయే 7 రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు మరియు వడగాలులు కొనసాగనున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమీషనర్ జి.రఘునాథ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల మేరకు ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ, నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్య సమస్యలు ఉన్న వారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయటకు రావద్దని తెలిపారు.ఎండలో విధులు

నిర్వహించే కార్మికులు, రోడ్లపై వ్యాపారం చేసే వారు, శానిటేషన్ సిబ్బంది మరియు నిర్మాణ కార్మికులు తలకు టోపీ లేదా గుడ్డ కట్టుకోవడం, తరచూ నీరు తాగడం, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీరు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం తప్పనిసరి అని సూచించారు.పిల్లలను ఎండలో ఆడనివ్వకూడదని, వాహనాల్లో చిన్నపిల్లలను ఒంటరిగా వదిలివేయరాదని హెచ్చరించారు. అలాగే ప్రజలు తేలికపాటి కాటన్ దుస్తులు ధరించడం, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు ఉపయోగించడం మంచిదని తెలిపారు.వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం, తలనొప్పి, వాంతులు, అధిక అలసట, చెమటలు ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కమిషనర్ గారు సూచించారు. అదేవిధంగా ఎవరైనా వడదెబ్బకు గురైనట్లు అనిపించినా లేదా ఆరోగ్య సమస్యలు ఎదురైనా సమీప అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (ఖూఎజ) ను సంప్రదించవలసింది గా ఆయన తెలిపారు.ఆరోగ్య విభాగ సిబ్బందిని కూడా అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కమీషనర్ కోరారు.

ఎంజీఎన్ఆర్జీని పునర్ధించాలి - పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

కంచికచర్ల మే 20 మనసులో మాట.. కీసర,గండేపల్లి,పేరకలపాడు,కంచికచర్ల గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధి కార్మికులు నాయకులు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిప్ భారత్ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం (విబి-రాంబి) తో గ్రామీణ ప్రాంతాల్లో నీరుద్యోగం మరింతగా పెరిగిపోతుంది ప్రభుత్వం ప్రకటించింది కానీ ఇప్పుడున్న మరొకరు ఉపాధికి కూడా ఇది ఉరితాళ్ళు బిగిస్తుంది. మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి, గ్రామీణ కార్మికులను కార్పొరేట్ శక్తులకు చౌక శ్రమగా మార్చడానికి పద్ధతి ప్రకారం దీన్ని బలహీనపరుస్తుంది, వి బి జి రాంజీ అనేది పని హక్కులను కాలరాసే ఒక ప్రమాదకరమైన విధానం. ఇది ఉపాధి కల్పించే చట్టం కాదు నిరుద్యోగం ఆకలి చావులు వలసలు మరణాలకు గ్యారెంటీ ఇచ్చే విధానం. పేరుకి 125 రోజుల పని దినాలు

కల్పిస్తున్నాం అన్న 60 రోజులు వ్యవసాయ సీజన్లో నిషేధించారు. దీనివలన పని దినాలు తగ్గుతుంది పాత చట్టంలో 90% నిధులు కేంద్రం వాటా మందులు చేసేది. కొత్త చట్టం ప్రకారం 60 శాతం నిధులు కేంద్ర రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలని కొత్త చట్టం చెబుతుంది. దీనివల్ల సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వేతనాల వల్ల తీవ్ర ఉపాధి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. రోజుకు రెండుసార్లు డిజిటల్ హాజరు పని ప్రదేశాల్లో కార్మికుల ఫోటోలను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని నిర్బంధ విధానాలను తీవ్రంగా ఖండించాలి. కార్మిక వర్గం సమిష్టిగా ఈ దాడులను తిప్పి కొట్టాలి దేశాన్ని కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసే విధానాలను ప్రజలు సహించరు ఉపాధి హామీ రక్షణకు పని ప్రదేశాలు నిరసన తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు 300/- రూపాయలు ఇవ్వటానికి 100 కారణాలు పెట్టి ఉపాధి నుండి మనల్ని దూరం చేయడానికి మోడీ, బాబు ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాయి కాబట్టి పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలి.ఫేస్ యాప్ రెండు పూటల పనినీ రద్దు చేయాలి.పెండింగ్ వేతనాలు ప్లే సిప్స్ పనిముట్ల ప్రమాదంలో చనిపోతే 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని. కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని మంచినీళ్లు టెంటు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల నాయకులు గోపి నాయక్, ఉపాధి హామీ కార్మికులు పద్మావతి,సునీత,ఉషారాణి, బాజీద్ బి,భారతి,ఏసుబాబు, నరసింహ, వెంకటరమణ, లక్ష్మి, శివకుమారి, కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎండల తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

గుంటూరు, మే 20 (మనసులో మాట) రానున్న ఐదు రోజుల పాటు జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉండనుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ రానున్న ఐదు రోజులలో వేసవి తీవ్రత (హీట్ ఇండెక్స్) అధికంగా ఉంటుందని సూచించిందని అన్నారు. 41లీ సెల్సియస్ నుండి 50లీ సెల్సియస్ వరకు ఎండ వేడిమి ఉండవచ్చని తెలియజేసిందన్నారు. అత్యవసర పనులు ఉంటే మినహా ప్రజలు ఎవరు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రావద్దని సూచించారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, వదులు దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని

సూచించారు. చిన్నారులు, వయసు మీరినవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపి, తలపాగా వంటివి ధరించాలన్నారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని, అధికారులు ప్రజలకు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తం చేయాలని ఆదేశించారు. జన కూడళ్ల వద్ద నీడను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధి హామీ, భవన నిర్మాణ, ఇతర బహిరంగంగా చేసే శ్రమతో కూడిన పనులను చల్లగా ఉండే ఉదయం, సాయంత్రం సమయాలకు మార్పు చేయాలని ఆదేశించారు. వడదెబ్బ తినకుండా జాగ్రత్తలు చేపట్టాలని, అత్యవసర సమయాల్లో సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి తగిన వైద్య సేవలను పొందాలని సూచించారు.

పురపాలక సంఘం ఆధ్వర్యంలో
మజ్జిగ పంపిణీ

చిలకలూరిపేటమే 20 మనసులో మాట.. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత మరియు ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని జిల్లా అధికారులు సూచించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ ఆఫీస్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఎండదెబ్బకు గురికాకుండా ఉండేందుకే ఈ మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలంతా ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

వోణిల బహూకరణ వేడుకల్లో పాల్గొన్న మాజిమంత్రి విడుదల రజిని

నాదెండ్ల మే 20, మనసులోమాట.. నాదెండ్ల మండలం, బుక్కాపురం గ్రామ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్రి అరుణ్ బాబు కుమార్తె ఓణీల బహూకరణ వేడుకలో పాల్గొని వారి కుమార్తెను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని. బుక్కాపురం గ్రామ వైసిపి నాయుకులు, గ్రామ కార్యకర్తలు, పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో అగ్ని ప్రమాదం..
అప్రమత్తమైన సిబ్బంది

సత్తెనపల్లి,మే 20 (మనసులో మాట): సత్తెనపల్లిలో బుధవారం విద్యుత్ కార్యాలయం సమీపంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ తీగల నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి, సమీపంలోని కరెంట్ కాటేజ్ వైపు వేగంగా వ్యాపించాయి. ఈ ఘటనను గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించిన అధికారుల చర్యలతో ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు విద్యుత్ శాఖ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది చురుకైన చర్యలను అభినందించారు.

నిబంధనలు పాటిస్తేనే బహుళ అంతస్తు భవనాల నిర్మాణాలకు అనుమతులు

గుంటూరు మే 20 (మనసులో మాట) నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల పై నిర్మాణాలు చేయకుండా, డ్రైనేజి లైన్ ని మేజర్ డ్రైన్ లోకి కనెక్ట్ చేయాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ ఇన్నర్ రింగ్ రోడ్, టీచర్స్ కాలనీ, రెడ్డిపాలెం, కాకుమానువారితోట తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి, సెట్ బ్యాక్, రోడ్ ల కొలతలు తనిఖీ చేసి, తదుపరి అనుమతులకు సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నామన్నారు. భవనాలు నిర్మాణ దశలోనే వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబందనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి, నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రోడ్ల మీదకు ర్యాంప్ లు, డ్రైన్ల ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణం చేసిన వాటిని తొలగించాలని స్పష్టం చేశారు. ప్రదానంగా సెట్ బ్యాక్ పోర్షన్ లో ఏ విధమైన నిర్మాణాలు చేయకూడదని, జనరేటర్లు కూడా పెట్టడానికి వీలు లేదన్నారు. గ్రీనరీకి ప్లాన్ లో చూపిన విధంగా ఉండాలన్నారు. వాచ్ మెన్ రూమ్ నగరపాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే ఏర్పాటు చేసుకోవాలన్నారు. అపార్ట్మెంట్ నిర్వాహకులే డ్రైనేజి లైన్ ను మేజర్ డ్రైన్ వరకు కనెక్ట్ చేసుకోవాలన్నారు. అనంతరం ఎల్ఆర్ఎస్ లకి సంబంధించి వివరాలు అడిగి త్వరగా పూర్తి చేయాలన్నారు. కాకుమానువారి తోటలో త్రాగునీటి కలుషిత ఫిర్యాదుని ఇంజినీరింగ్ అధికారులు స్వయంగా పరిశీలించి, సమస్య ఉంటే తక్షణ చర్యలు తీసుకోవాలని, 3 వంతెనల వద్ద డ్రైన్ లో వ్యర్థాలు లేకుండా తొలగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఏసిపీ రెహ్మాన్, డిఈఈ రమేష్, ఎస్ఎస్ సాంబయ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాదెండ్ల మండలంలో, ప్రకృతి వ్యవసాయానికి ఊతం
- చిరుమామిళ్లలో పీఎండీఎస్ కార్యక్రమం రైతులకు అవగాహన

నాదెండ్ల మే 20, మనసులోమాట, పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం, చిరుమామిళ్ల గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ కె. అమల కుమారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐసీఆర్పీ భార్గవి కాంపాక్ట్ బ్లాక్‌లో 5 ఎకరాల్లో, ఐసీఆర్పీ అనుష కాంపాక్ట్ బ్లాక్‌లో మరో 5 ఎకరాల్లో విత్తన గుళికలు తయారు చేసి పీఎండీఎస్ విధానాన్ని అమలు చేశారు. రైతులకు పీఎండీఎస్ విధానం ప్రయోజనాలపై వివరంగా అవగాహన కల్పించారు. డీపీఎం కె. అమల కుమారి మాట్లాడుతూ భావితరాలకు ప్రకృతి వ్యవసాయం ఒక రక్షణ కవచంలాంటిదని తెలిపారు. పీఎండీఎస్ విధానం ద్వారా భూమిలో జీవవైవిధ్యం పెరిగి నేల సారవంతం అవుతుందని చెప్పారు. ఎల్‌నినో వంటి వాతావరణ మార్పుల ప్రభావాన్ని తట్టుకునే సామర్థ్యం ఈ విధానానికి ఉందని వివరించారు. మండలంలోని రైతులందరూ పీఎండీఎస్ కిట్లను వినియోగించి ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతుల్లో విప్లవాత్మక మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. వానపాములు, సూక్ష్మ జీవులు భూమికి నిజమైన మిత్రులని పేర్కొన్నారు. పీఎండీఎస్ అమలుతో సూక్ష్మ జీవులు అభివృద్ధి జరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే ఈ విధానం ద్వారా నీటి వినియోగం, సాగు ఖర్చులు తగ్గి రైతులకు అధిక లాభాలు వస్తాయని చెప్పారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహార పదార్థాలు మంచి పోషక విలువలు కలిగి ఉండటంతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రైతులు భవనం శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి , ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు (ఖీమీం), ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ
- రైల్వే గేటు వద్ద 289 ఆర్వో నిర్మాణంపై రైతులతో మాట్లాడుతున్న ఆర్డిఓ, బాలకృష్ణ

నాదెండ్ల మే 20, మనసులోమాట, గుంటూరు గుంతకల్లు మార్గంలోనే మండలంలోని సాతులూరు కనపర్రు-సాతులూరు రహదారిలో ఉన్న 289 రైల్వే గేటు వద్ద ఆర్వో బి నిర్మించేందుకు బుధవారం నరసరావుపేట ఆర్డీవో బాలకృష్ణ నాదెండ్ల తాసిల్దార్ కుటుంబరావు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ జంపని వీర వసంతరావు, గ్రామస్తులు ఈ గేటు వద్ద ఆర్ వో బి ని నిర్మించాలని ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు . అందుకు ఆర్డిఓ సుముకత వ్యక్తం చేసి ఆర్ఓబి కి ప్రతిపాదన చేసి రైల్వే అధికారులకు పంపిస్తాను అన్నారు. గతంలో ఇది రైల్వే అధికారుల దృష్టిలో ఆర్ఓబి నిర్మించిందికే ప్రతిపాదన చేశారు అన్నారు. నిర్మాణానికి భూ సేకరణ అవసరమైతే రైతులు నష్టపరిహారం తీసుకొని కొంత భూమి ఇవ్వవలసి ఉంటుందని ఆర్డీవో బాలకృష్ణ సూచించారు. గ్రామస్తులు భూమి ఇచ్చేందుకు సానుకూలంగా స్పందించారు. అనంతరం 290 బుక్కాపురం, సాతులూరు రైల్వే గేటును పరిశీలించారు ఈ గేటును మూసివేయకుండా 4.5 మీటర్ల ఎత్తు ఆర్ వో గాని లేదా 2.5 ఆరో గాని నిర్మించాలన్నారు. 2.5 ఎత్తు నిర్మించినట్లయితే రైలు కట్టకి దక్షిణ భాగంలో సర్వీస్ రోడ్డు సాతులూరు, కనపర్రు గేట్ వరకు నిర్మించాలని ఆర్డీవో దృష్టికి తెచ్చారు. ఎందుకు ఆర్డీవో మూడు ప్రతిపాదనలు ఆర్వో నిర్మించేందుకు గాని లేక నాలుగున్నర మీటర్లు లేదా రెండున్నర మీటర్లు నిర్మించి సర్వీసు రోడ్డు నిర్మించేందుకు మూడు ప్రతిపాదనలు రైల్వే అధికారులకు పంపిస్తామన్నారు. కనపర్రు,సాతులూరు మార్గంలో ప్రతిపాదన చేశారు అన్నారు. ఆర్డీవో వెంట విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు, పి ఆర్ ఏ ఈ వెంకటేశ్వరరావు, మండల సర్వేయర్ రాంబాబు వీఆర్వోలు అంజలి వీరయ్య గ్రామ సర్వేయర్లు ఈపూరి త్రిపాలు, హర్నిని గ్రామస్తులు బండారుపల్లి మస్తాన్రావు, ఈ దిరా కోటయ్య స్వామి, ఈదర నాగేశ్వరరావు, ఏ వన్ చికెన్ సెంటర్ అధినేతర ఈదర సాంబశివరావు, చుండు అనిల్, పాటిబండ్ల రమేష్ తదితరులు ఉన్నారు.

అండగా తెలుగుదేశం

మృతి చెందిన నాయకుడి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట మే 20 (మనసులో మాట): నరసరావుపేట మండలం, ఉప్పలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కన్యధార శ్రీనివాసరావు రెండు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో నరసరావుపేట శాసనసభ్యులు ఉప్పలపాడు గ్రామంలోని శ్రీనివాసరావు నివాసానికి విచ్చేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కన్యధార శ్రీనివాసరావు పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్మరించుకున్నారు. శ్రీనివాసరావు కి తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వం ఉండటంతో, వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన రూ. 5,00,000/- ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను నాయకుడిని తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబ సభ్యుడిలా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుంది. శ్రీనివాసరావు అకాల మరణం పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ ముఖ్య నాయకులు,మండల స్థాయి నాయకులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాదెండ్ల మండలానికి చేరిన

పాఠ్యపుస్తకాలు

నాదెండ్ల మే 20, మనసులోమాట, 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నాదెండ్ల మండలంలోని 48 ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలు,9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 1 ఏపీ మోడల్ స్కూల్, 1 కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలలో,1వ తరగతి నుండి10 పదవ తరగతి వరకు విద్య నభ్యసిస్తూ ప్రస్తుతం పాఠశాలలో అన్నెన్లో ఎన్రోల్ అయిన5100 మంది విద్యార్థులకు సంబంధించి సుమారు 30 వేల పాఠ్యపుస్తకములు అవసరం కాగా ఇప్పటికే 28 వేల పాఠ్య పుస్తకాలు గవర్నమెంట్ టెక్స్ట్ బుక్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ గుంటూరు జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రమునకు చేరినవి. ఈమని కృష్ణారెడ్డి,మండల విద్యాశాఖ అధికారి నాదెండ్ల.

ఓడిన చోటే గెలిచి... ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

నరసరావుపేటలో 80 శాతం ఎన్నికల హామీలు పూర్తి!

ప్రగతి పండుగ, మే 27, 28 తేదీల్లో టీడీపీ 'మహానాడు'కు ఘనంగా సన్నాహాలు! - ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట మే 20 (మనసులో మాట): 2024 సార్వత్రిక ఎన్నికల వేళ ఉమ్మడి కూటమి తరపున నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన లోకల్ మేనిఫెస్టో హామీలలో ఇప్పటికే 80 శాతం విజయవంతంగా నెరవేర్చామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక గుంటూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగిలిన హామీలలో మరో 10 శాతం అభివృద్ధి పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ గడిచిన ఏడేళ్లుగా నియోజకవర్గంలో తనతో కలిసి నడిచిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. 2019 ఓటమి తర్వాత కూడా అధైర్యపడకుండా నరసరావుపేట పట్టణంలో వైద్య వృత్తిని కొనసాగిస్తూ నిరంతరం ప్రజల్లోనే ఉన్నానని గుర్తుచేశారు. కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా ఓటర్లు నన్ను నమ్ముతారనే విశ్వాసంతో ప్రయాణం చేశానని, ఓడిన చోటే గెలవాలనే పట్టుదలతో పనిచేసి ప్రజల ఆశీస్సులు పొందానని పేర్కొన్నారు. తాము కమ్యూనిస్టు భావాలున్న కుటుంబం నుండి వచ్చామని, టీడీపీ ఆవిర్భావమే కమ్యూనిస్టు ఉద్యమాల స్ఫూర్తితో జరిగిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ నేడు 44వ మహానాడు వేడుకలను జరుపుకోబోతుండటం గర్వకారణమన్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మరియు రాష్ట్ర సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మహానాడును అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వర్గీయ కోడెల శివప్రసాదరావు నరసరావుపేటలో చేసిన అసాధారణ అభివృద్ధి, ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఆయన సాధించిన విజయాలే తమకు నిరంతర స్ఫూర్తి అని కొనియాడారు. కరోనా కష్టకాలంలో అప్పటి వైసీపీ ప్రభుత్వ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇల్లు దాటని పరిస్థితుల్లో కూడా, టీడీపీ శ్రేణులు ప్రాణాలకు తెగించి ప్రజలకు అండగా నిలిచామని గుర్తుచేశారు. అనంతరం సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో తాగునీరు, మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిందని తెలిపారు. నరసరావుపేట శివారు ప్రాంతాలైన ఎస్ఆర్కేటీ కాలనీ, బాలయ్య నగర్, చంద్రబాబు నాయుడు కాలనీ, సాయి నగర్‌లలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు పైప్‌లైన్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిలిచిపోయిన మంచినీటి పథకాలను పునరుద్ధరించి ఇంటింటికీ నీరు అందిస్తున్నామని, కొన్ని గ్రామాల్లో పనులు పూర్తి కాగా, మరికొన్ని గ్రామాల్లో 90% పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. గత ఐదేళ్లుగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన పంట కాల్వలను బాగుచేసి, చివరి భూములకు సైతం సాగునీరు అందుతుందోలా చేశామన్నారు. 2014-19 మధ్య కోడెల శివప్రసాదరావు హయాంలో ములకలూరులో మెజారిటీ భాగం పూర్తయి.. గత ఐదేళ్లలో నిలిపివేసిన ముస్లిం మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాలను ప్రస్తుతం తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నూటికి నూరు శాతం నెరవేరుస్తామని కొల్లి బ్రహ్మయ్య స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కూటమి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేట పట్టణంలోని జనాభా గణన

- మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు

చిలకలూరిపేట: పట్టణ ప్రజలందరికీ పట్టణంలో జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ ప్రక్రియ రెండు విడతలుగా సాగనుంది. ప్రస్తుతం మొదటి విడతలో భాగంగా కుటుంబ సర్వే మరియు ఇళ్ల గణన ప్రక్రియ జరుగుతోంది. అనంతరం, మార్చి 2027లి లో కుల గణన లేదా పాపులేషన్ జనాభా గణన నిర్వహించడం జరుగుతుంది. పట్టణంలోని ప్రజలందరూ ఈ జనాభా గణనలో తప్పనిసరిగా పాల్గొని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కమిషనర్ పి శ్రీహరి బాబు కోరారు. పట్టణంలోని అద్దె ఇళ్లలో ఉంటున్న వారైనా, లేదా ఇతర ఏ విధానంలో నివసిస్తున్న వారైనా సరే.. ప్రతి ఒక్కరూ జనాభా లెక్కల్లో తమ పేర్లను నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది.

గతంలో ఎవరైనా 'సెల్ఫ్ఎన్యుమరేషన్' స్వయం నమోదు చేసుకుని ఉంటే, ఎన్యుమరేటర్ మీ ఇంటికి వచ్చినప్పుడు దానికి సంబంధించిన ఐడీ ని వారికి అందించాలి. ఆ ఐడీని సిబ్బంది సిస్టమ్‌లో ఎంటర్ చేయగానే మీ వివరాలు ఆటోమేటిక్‌గా అప్‌డేట్ అవుతాయి. ఈ సర్వే ప్రక్రియలో ప్రజల నుంచి బ్యాంక్ అకౌంట్ నంబర్, ఆధార్ నంబర్, లేదా పాన్ కార్డ్ నంబర్ వంటి ఎటువంటి వ్యక్తిగత మరియు సున్నితమైన సమాచారాన్ని సిబ్బంది అడగరని, కాబట్టి వాటిని ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం కుటుంబ పెద్ద పేరును సేకరించి, మీ ఇంటి పరిస్థితులకు సంబంధించిన దాదాపు 33 చిన్న చిన్న ప్రశ్నలను మాత్రమే అడుగుతారు. కేవలం ఐదు నిమిషాల్లోనే ఒక ఇంటికి సంబంధించిన జనాభా లెక్కల సేకరణ పూర్తవుతుంది.పట్టణాల అభివృద్ధికి బడ్జెట్ విడుదల కావాలన్నా, లేదా భవిష్యత్తు కోసం ఏదైనా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నా ఈ జనాభా లెక్కలు చాలా కీలకం. కావున, పట్టణ ప్రజలందరూ సహకరించి, జనాభా లెక్కల సేకరణ కోసం మీ ఇంటికి వచ్చే మా సిబ్బందికి ఖచ్చితమైన వివరాలను అందించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరి బాబు విజ్ఞప్తి చేశారు.

వారం రోజులు జాగ్రత్త

- మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు హెచ్చరిక

చిలకలూరిపేటమే 20 మనసులో మాట.. రానున్న వారం రోజుల పాటు ఎండల తీవ్రత విపరీతంగా ఉండబోతోందని, పట్టణ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఒక ప్రకటనలో హెచ్చరించారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలు తమ రోజువారీ పనులను ఉదయం 10 గంటల లోపే ముగించుకోవాలని ఆయనసూచించారు.అత్యవసరమైతే తప్ప అనవసరమైన పనుల కోసం మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని, సాయంత్రం వేళ చల్లబడిన తర్వాతే పనుల కోసం బయటకు రావాలని కోరారు.ఒకవేళ అనివార్య కారణాల వల్ల ఎండలో బయటకు రావలసి వస్తే ఖచ్చితంగా గొడుగులు ధరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుకునేందుకు ఎలక్ట్రోలైట్ వాటర్, మజ్జిగ, కొబ్బరిబొండాల నీళ్లతో పాటు చలవచేసే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని ఆయన తెలిపారు.

మున్సిపల్ కార్యాలయంలో చలివేంద్రం

ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, మున్సిపల్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యార్థం కార్యాలయ ఆవరణలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్లు కమిషనర్ శ్రీహరి బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. పట్టణ ప్రజలందరూ ఈ వారం రోజుల పాటు తగిన జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

వైసీపీ పెట్రో డ్రామాలు అట్టర్ ఫ్లాప్ షోలు

- ఏపీలో పెట్రోల్ బాదుడుకు జగన్ రెడ్డే బ్రాండ్ అంబాసిడర్

- నాడు చేసిన పాపాలకు సమాధానం చెప్పాలి - జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ బాలాజి

చిలకలూరిపేటమే 20 మనసులో మాట .. ఏదో విధంగా ప్రజల్లో అలజడి సృష్టించి లబ్దిపొందటానికి వైసీసీ చేస్తున్న వీధి నాటకాలు ...ప్రజల మన్ననలు పొందలేవని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అసలు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల, కేంద్ర ప్రభుత్వం రేట్లు పెంచితే.. ఆ కేంద్రం వైపు కన్నెత్తి కూడా చూడకుండా, ఒక్క మాట కూడా అనకుండా కేవలం కూటమి ప్రభుత్వంపై విమర్శలకు వీరి అగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. అన్ని విషయాలు తెలిసిన ప్రజలు వైసీపీ డ్రామాలకు దూరంగా ఉన్నారని, అన్ని చోట్లు వైసీపీ వీధి నాటకాలు అందుకే అట్టర్ ఫ్లాప్‌గా నిలచాయని వెల్లడించారు.

ఏపీలో పెట్రోల్ బాదుడుకు జగన్ రెడ్డే బ్రాండ్ అంబాసిడర్..

నాడు తాము చేసిన పాపాలను దాచేసి, ఇప్పుడు అధికారంలో లేము కాబట్టి ఏదో ఒక డ్రామా ఆడాలనే

తాపత్రయం తప్ప వైసీపీ నిరసనల్లో అణాపైసా పస లేదని బాలాజి పేర్కొన్నారు. ప్రజల సమస్యల కోసం నిర్మాణాత్మకంగా పోరాడటం చేతకాక, ఇలాంటి సిల్లీ ట్రిక్కులతో వీధి నాటకాలు వేస్తూ కాలక్షేపం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా ఉండటానికి అసలు సిసలైన బ్రాండ్ అంబాసిడర్ ఎవరో కాదని .. సాక్షాత్తూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గుర్తు చేశారు. 2019లో ముఖ్యమంత్రి పీఠం ఎక్కి ఎక్కడంతోనే రోడ్ సెస్ అంటూ ముద్దుగా పేరు పెట్టి, లీటరుకు రెండు రూపాయల వడ్డనతో జనం జేబులకు చిల్లు పెట్టారని, . ఆ తర్వాత ఆ రేట్లను తగ్గించే ప్రయత్నమే చేయకుండా, ఉన్నవన్నీ ఊడ్చేసి, అప్పుల కుప్పలు చేసి గద్దె దిగారని వెల్లడించారు. నాడు జగన్ రెడ్డి వేసిన ఆ రోడ్ సెస్ బాదుడు వల్లనే నేటికీ ఏపీలో ఇంధన ధరలు దేశంలోనే టాప్‌లో దూసుకుపోతున్నాయని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు పెంచిన పన్నుల భారాన్ని, చేసిన అప్పులను ప్రజలు అంత తేలికగా మర్చిపోయారని వైసీపీ నేతలు భ్రమిస్తున్నారని, నాడు తాము చేసిన పాపాలను దాచేసి, ఇప్పుడు అధికారంలో లేము కాబట్టి ఏదో ఒక డ్రామా ఆడాలనే తాపత్రయ పడుతున్నారని వెల్లడించారు. ముందుగా తాము చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని బాలాజి డిమాండ్ చేశారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉండి ప్రజలకు మేలు జరిగే విషయాల గురించి ఆలోచించాలని సూచించారు.

ఉద్యాన పంటల సాగుతో రైతులకు ఆర్థిక స్థిరత్వం రాష్ట్రానికి ఆదాయం

- ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీల సద్వినియోగంతో, తక్కువ పెట్టుబడి, శ్రమతో ఉద్యాన పంటలతో అధిక లాభాలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట మే 20 మనసులో మాట .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుపెంపుపై దృష్టి సారించడం వల్ల, రాష్ట్రంతో పాటు.. రైతాంగానికి లబ్ధి కలుగుతుంది. సంప్రదాయ వ్యవసాయ విధానాలతో నష్టాల పాలవుతున్న రైతులకు ఉద్యాన పంటలసాగు తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందనే చెప్పాలి. ముఖ్యంగా. చిన్న, సన్నకారు రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితి తప్పకుండా మెరుగు పడుతుంది. దాంతో పాటే రాష్ట్ర వ్యవసాయరంగం గణనీయమైన పురోగతి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఉద్యాన పంటల సాగులో ఇప్పటికే దేశంలో ముందంజలో ఉన్న రాష్ట్రం... రాయలసీమతో పాటు.. ఆయా పంటల సాగుకు అనువైన ఇతర ప్రాంతాలను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు మరిన్ని చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం దిశగా తీసుకుంటున్న చర్యలు తప్పక సత్ఫలితాలనిస్తాయి. పండ్లు, పూల తోటలు, ఆయిల్ పామ్ వంటి భిన్నమైన పంటల సాగుతో రైతులకు ప్రత్యక్షంగా అనేక లాభాలు చేకూరుతాయి. తక్కువ ఖర్చు.. స్వల్ప పెట్టుబడితో సంప్రదాయ పంటలకంటే అధిక ఆధాయం రైతులు పొందవచ్చు. ఎక్కువ ఎండలు. అధిక వర్షాలు.. వర్షాభావ పరిస్థితులను తట్టుకొని నిలకడైన ఉత్పత్తిని అందించడంలో ఉద్యాన పంటలది ఎప్పుడూ పైచేయే. ప్రభుత్వం ఇప్పటికే

చేపట్టిన నీటి భద్రత చర్యలకు ఈ తరహా పంటల సాగు మరింత మేలు చేస్తుంది. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఉద్యాన పంటలతోనే సాధ్యమవుతుంది. ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతులతో రైతులకు మునుపెన్నడూ చూడని లాభాలు సొంతమవుతాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసే కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ-మార్కెటింగ్ సౌకర్యాలతో పంట ఉత్పత్తుల అమ్మకం సమస్యలు, దళారుల దోపిడీ నుంచి రైతులకు విముక్తి లభిస్తుంది. సాగుదారులకే కాకుండా .. అదనపు ఉపాధి అవకాశాల లభ్యతతో నిరుద్యోగులు, బడావ్యాపారులతో పాటు..చిన్నాచితకా వర్తకులకు అదనపు ప్రయోజనాలు లభిస్తాయి. పండ్లతోటల సాగుతో.. ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందుతాయి.

ఇప్పటికే ఆయిల్ పామ్ సాగులో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా ఉంది. చిత్తూరు, కడప, అనంతపురం, ఏలూరుతో పాటు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఈ సాగు అధికంగా ఉంది. దీన్ని మరింత పెంచడంతో పాటు.. ఉద్యాన సాగులో ప్రధానమైన పండ్ల తోటల పెంపకం విరివిగా సాగులోకి వస్తుంది. మామిడి, అరటి, బొప్పాయి. సపోటా, నిమ్మ, దానిమ్మ, జామ, బత్తాయి, కొబ్బరి అవకాడో, రేగు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటల సాగుతో, ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించి, వారి ఆరోగ్య పరిరక్షణకు దోహదపడిన ప్రధాన రాష్ట్రంగా ఏపీ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుంది. రాష్ట్ర రైతాంగం ఉద్యాన శాఖ సూచనలు, సలహాలు, శిక్షణను అమలు పరిచే దిశగా వెంటనే అడుగులు వేయాలి. ప్రభుత్వం ఉద్యాన సాగుకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలతో పాటు, మైక్రోఇరిగేషన్ విధానాలపై లభించే భారీ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్త పండ్ల తోటల సాగు.. నర్సరీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో ఉత్తమ ఫలితాల సాధనతో తెలుగు రైతులు, దేశ రైతాంగానికే స్ఫూర్తినిచ్చేవారిగా నిలవాలి. నీటి ఎద్దడి అధికంగా ఉండే పల్నాడు జిల్లా రైతాంగం ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రాష్ట్ర వ్యవసాయ శాఖ, ముఖ్యంగా ఉద్యాన శాఖ అందిస్తున్న అవకాశాల సద్వినియోగంపై ప్రతి రైతూ ప్రత్యేక దృష్టి పెట్టాలి." అని ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.

యువకుడు అనుమానాస్పద మృతి

తెనాలి మే20(మనసులో మాట).. మండల పరిధిలోని కంచర్లపాలెం గ్రామంలో యువకుడి మృతి కలకలం రేపింది. గ్రామంలోని వాలీబాల్ కోర్టు సమీపంలో జరిగిన ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటన విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు.మృతుడు కంచర్ల పాలెం గ్రామానికి చెందిన కోపల్లె కార్తిక్(18)గా పోలీసులు గుర్తించారు.అక్కడే

ఉన్న వాలీ బాల్ స్తంబానికి హతుడు వేలాడుతూ వున్నాడు. హత్య లేక ఆత్మ హత్య అన్న కోణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని తెనాలి డీఎస్పీ బి. జనార్ధనరావు పరిశీలించారు.కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. ఘటనపై ఆధారాలు సేకరించేందుకు క్లూస్ టీమ్ రంగంలోకి దిగింది.పోలీస్ జాగిలంతో, సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యుద్ధం పేరుతో కృత్రిమ కొరత ఏర్పాటు చేస్తున్న

కొందరు సిగరెట్ వ్యాపారులు

నందిగామ మే 20 మనసులో మాట.. నందిగామలో కృత్రిమ సిగరెటు కొరతను సృష్టిస్తున్న సముద్రాల సూర్యం, మరి కొందరు వ్యాపారులు 95 రూపాయలు పెట్టే ఖరీదు ఉండగా 115 రూపాయలది అమ్ముతున్న వైనం గోల్డ్ ఫ్లాగ్ సిల్క్ 185 రూపాయలు ఉండగా దానిని 300 రూపాయలు అని చెబుతున్న వైనం చిరు వ్యాపారులు సిగరెట్లు హోల్సేల్ కోట్లలో కొనుక్కొని వారి బడ్డీలలో పెట్టుకొని చిల్లర కుట్లలో పెట్టుకొని అమ్ముకొని పెట్టెకుపది రూపాయలు లేదా ఐదు రూపాయలు లాభానికి అమ్ముకుంటూ ఉంటారు ఏకంగా యుద్ధం పేరు చెప్పి 100 రూపాయలు గోల్డ్ ఫ్లాక్ సిల్క్ ప్యాకెట్ పై,వీల్స్ సిగరెట్ ప్యాకెట్ పై 15 రూపాయలు పెంచి తీసుకుంటే తీసుకోండి యుద్ధం జరిగింది సిగరెట్లు రావటం లేదు అని అంటున్నారు అసలు యుద్ధానికి సిగరెట్లు ఏమిటి సంబంధం సబంధిత అధికారులు హోల్సేల్ దుకాణాలపై దాడి చేసి ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులు కోరుకుంటున్నారు

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

నకరికల్లు మే 20, మనసులో మాట.. నకరికల్లు మండలం, కండ్లగుంట గ్రామంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. మే 19-25 వరకు జరుగుతున్న గ్రామీణ అవగాహన కార్యక్రమంలో 61 మంది విద్యార్థినులు స్వచ్ఛ భారత్ ర్యాలీ చేపట్టి గ్రామంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా. విజయ్ కుమార్, డా. సంధ్యారాణి, డా. సువర్ణలత, డా. గుణశ్రీ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలని పరిశీలించిన ఎంఈవో

దుర్గి మే 20 (మనసులో మాట).. ప్రభుత్వం విద్యాబివృద్ధికి అందిస్తున్న మెరుగైన వసతులను ప్రతి విద్యార్థి అందుకోవాలని దుర్గి మండల వీజూ -1 పి రమేష్ బాబు, వీజూ -2 డి బెంజిమాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుర్గి ప్రధానోపాధ్యాయులు (ఖీూజ) జన.ఎ. హనుమంతరావు కోరారు. మంగళవారం ఉమ్మడి గుంటూరు విద్యాశాఖ ద్వారా అందిన పాఠ్యపుస్తకాలను పరిశీలించారు. ఈ మేరకు దుర్గి మండల విద్యాశాఖాదికారులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు.

పాడి పరిశ్రమను లాభవంతంగా నిర్వహించాలి

భట్టిప్రోలు మే 20 మనసులో మాట.. పాడి పరిశ్రమను ప్రస్తుత పరిస్థితులలో రైతులు లాభవంతంగా నిర్వహించుకునే విధంగా తగిన మెలకువలు పాటించాలని హెరిటేజ్ డైరీ రీజనల్ మేనేజర్ పి నాగ అప్పారావు ఉన్నారు.బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ని హెరిటేజ్ డైరీ వారి సౌజన్యంతో స్థానిక శ్రీ వెంకటేశ్వర పాల సేకరణ కేంద్రం వద్ద రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్లాంట్ మేనేజర్ జొన్న నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగ అప్పారావు మాట్లాడుతూ రైతులకు వాటి పరిశ్రమ"భీమా" వంటిదన్నారు.1992లో తోలుతగా హెరిటేజ్ డైరీ ని స్థాపించడం జరిగిందన్నారు. భట్టిప్రోలు లోని ప్లాంటును 2002 డిసెంబర్ 29న ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలోని 15 రాష్ట్రాలలో డైరీ విస్తరించిందన్నారు. నిత్యం18 లక్షల లీటర్ల పాలు సేకరించటం జరుగుతున్నదన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ పాల అవసరాలు మెండుగా ఉన్న నేపథ్యంలో రైతన్నలు పాడి పరిశ్రమ ను అభివృద్ధిపరిచి ఆర్థికంగా మెరుగుపడాలన్నారు. రైతులకు పలు సూచనలు చేశారు.హెరిటేజ్ డైరీ డాక్టర్ నీలేష్ పశువులకు"దానా" వినియోగం,పశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మినరల్ మిక్చర్, పశువుల దానా, కాల్నియం వినియోగాల గురించి వివరించారు.ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు ఎకరాల వరిగడ్డి వామి ని కోల్పోయిన డొక్కు సాంబశివరావుకు, కుంచే వెంకటేశ్వరరావు వ్యక్తిగతంగా అందించిన ఆర్థిక సాయంను నాగ అప్పారావు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాకేష్,ఆపరేటర్ హేమర్తి కిషోర్, రాజశేఖర్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్

భట్టిప్రోలు మే 20 మనసులో మాట.. దేశవ్యాప్తంగా నేడు మెడికల్ షాపులు బంద్ చేస్తున్న నేపథ్యంలో ఈ మేరకు ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్‌తో పాటు ఆంధ్ర డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపునిచ్చాయి. ఈ మేరకు భట్టిప్రోలు లోని మెడికల్ షాపులు పూర్తిగా బంద్ చేసి,షాపు యజమానులు బందులో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రసన్న లక్ష్మి, శ్రీనివాసరావులకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఈ-ఫార్మసీల నిర్వహణ,ఆన్‌లైన్‌లో యాంటీబయాటిక్స్ విచ్చలవిడిగా విక్రయించడం,ఏఐతో నకిలీ ప్రిస్క్రిప్షన్ల సృష్టి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మూరి మురళి సూర్య ప్రకాష్ రావు(మురళి),బూర్లే రూపేష్ కుమార్, అరుణకుమార్,మూర్తి,మద్దుల మల్లికార్జునరావు, కోట తాండవ కృష్ణ, మద్దుల శీను తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు పై బీసీ నేతల హర్షం - కేసన శంకరరావు

గుంటూరు మే 20 (మనసులో మాట): జన గణనను కుల ప్రాతిపదికన చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతించొద్దని, కొన్ని ఏజెన్సీలు కుల గణనలను దుర్వినియోగం చేస్తాయంటూ వేసిన పిల్లును సుప్రీంకోర్టు కొట్టి వేసి,జనగణనలో సమగ్ర కుల గణనను సమర్థిస్తూ ఇచ్చిన తీర్పును యావత్ ఓబిసి సమాజం-నేతలు హర్షిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు.ఈరోజు స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆ మేరకు సుప్రీంకోర్టు ను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఓబీసీలకు సమస్త రంగాలలో రాయితీలు-రిజర్వేషన్లను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరపాలంటే ముందుగా దేశ జనాభాలో ఓబీసీల జనాభా గ్రామస్థాయి నుండి దేశస్థాయి వరకు కచ్చితంగా తెలియాల్సి ఉందని సుప్రీంకోర్టు తెల్పడం సంతోషదాయకమన్నారు. అలాగే వివిధ ఓబీసీ కులాల విడివిడి జనాభా ఎంతుందో తెలిస్తేనే వారికి సంక్షేమ-అభివృద్ధి ఫలాల నందించటం కుదురుతుందని జనగణనలో సమగ్ర కుల గణనను సమర్థిస్తూ సుప్రీం తీర్పునివ్వడం సామాజిక న్యాయాన్ని గెలిపించి ఓబీసీలకు న్యాయం చేసేలా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. పైగా ఈసారి సెన్సెస్ లో కాస్ట్ సెన్సెస్ చేయాలనేది కేంద్ర ప్రభుత్వ విధాన నిర్ణయమని, దాంట్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోదంటూ సుప్రీం తెలపడం అభినందనీయమన్నారు. ఆనాటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వ మన్నా సెన్సెస్ తో పాటు క్యాస్ట్ సెన్సెస్ జరిపింది తప్ప, తిరిగి స్వతంత్ర భారతంలో మాత్రం సమగ్ర కుల గణన జరిపేందుకు కేంద్ర పాలకులెవ్వరూ ముందుకు రాలేదన్నారు.

దేశంలోని అన్ని జాతీయ ఓబీసీ సంఘాలు గల్లీ నుండి ఢిల్లీ వరకు కుల గణనకై అనేక ఉద్యమరూపాలలో పోరాటాలు నిర్వహిస్తూ వచ్చాయన్నారు. ఎట్టకేలకు ఈనాటికి మోడీ ప్రభుత్వం కుల గణనకు సిద్ధపడ్డ వేళ, ఈ రకమైన పిల్ వేసి ఆధిపత్య పెత్తందారీ వర్గాలు సుప్రీమ్ లో సవాల్ చేయడం దుర్మార్గమన్నారు. అనాదిగా అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకకు నెట్టబడి భారతీయ మనువాద సమాజంలో సామాజిక అణిచివేతకు, ఆర్థిక-రాజకీయ- సాంస్కృతిక రంగాలన్నింటిలో దోపిడీకి గురై,రకరకాల పేదనలకు గురవుతూ పేదలు-బడుగులుగా ఓబీసీ కులాలవారు జీవిస్తున్నారన్నారు. అందుకే అనేక దశాబ్దాలుగా ఎస్సీ ఎస్టీల వలెనే అన్నింటా రాయితీలు- రిజర్వేషన్ల కోసం ఓబిసి సమాజం పోరాడుతూ వస్తుందన్నారు. ప్రత్యేక మంత్రిత్వ శాఖ,సబ్ ప్లాన్ మేరకు బడ్జెట్లో నిధుల కేటాయింపుల కోసం, ప్రత్యేక రక్షణ చట్టం కోసం, చట్టసభలలో-స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల కోసం,మహిళా రిజర్వేషన్లలో సబ్ కోటా కోసం మూడు దశాబ్దాలకు పైగా ఉద్యమిస్తూ వస్తున్నామన్నారు. ఓబీసీల ఈ ప్రధాన డిమాండ్లన్నీ నెరవేరాలంటే ముందుగా జనగణనలో సమగ్ర కులగణన ను కేంద్ర ప్రభుత్వం నిర్వహించాల్సి ఉందన్నారు. అనేక దశాబ్దాల ఓబిసిల కలలు నిజం చేసేలా సుప్రీంకోర్టు తీర్పు ఉండటం ఆనందదాయకమన్నారు. భవిష్యత్తులో ఓబీసీలకు ఆర్థికపర రాయితీలు-రాజకీయ రిజర్వేషన్లు అందించాల్సి వస్తే తప్పనిసరిగా ఓబీసీల కులగణన అవసరమని సుప్రీమ్ తెగేసి చెప్పడం సంతోషదాయకమన్నారు. ఓబీసీ సమాజ చిరకాల వాంఛను యావత్ భారతావనికి ఈ విధంగా వెలుగెత్తి చాటిన సుప్రీంకోర్టుకు శంకరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు డోకిపర్తి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి మంగళగిరి ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటకృష్ణ, రాష్ట్ర నాయకులు ఉప్పాల వెంకట్రావు,దానా గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం

రా ఎన్టీఆర్ ఆర్గనైజేషన్ ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే కొండయ్య

చీరాల మే 20 : (మనసులో మాట).. జూనియర్ ఎన్టీఆర్ 43వ జన్మదినం సందర్భంగా. ' రా ఎన్టీఆర్ ఆర్గనైజేషన్' అధ్యక్షులు నిద్దాన సతీష్, మందూరి సాయి, నందమూరి యువత ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ లో రక్తదాన శిబిరం, అన్న క్యాంటీన్ లో అన్నార్తులకు అన్నదాన కార్యక్రమము, అన్న క్యాంటీన్ వద్ద నుండి గడియార స్తంభం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్ లో కేక్ కటింగ్, క్రాకర్స్ తో సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, టౌన్ అధ్యక్షులు దోగుపర్తి సురేష్ ,కౌన్సిలర్లు,,జాండ్రపేట తేజ,శివా రెడ్డి,రాజేష్ తలైవా, నరేష్, భార్గవ్, రాజబాబు, గులాబి తిరుపతయ్య, అజీమ్, అభిరామ్, మణికంఠ, శ్రీకాంత్, దీపు రాధే,కమల్ నియోజకవర్గ లోని నలుమూలల నుండి అభిమానులు భారీ ఎత్తున తరలి వచ్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

కాపులను దగా చేసిన కూటమి ప్రభుత్వానికి త్వరలో బుద్ధి చెబుతాం

రేపల్లె మే 20మనసులోమాట.. కాపుల ఓట్ల కోసం ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాపులకు మేలు చేసే విధంగా పనిచేస్తానని కాపులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కును ఉపయోగించుకొని ముఖ్యమంత్రి అవుతానని చెప్పి టిడిపి పార్టీకి కొమ్ముకాస్తూ కాపులను నట్టేట ముంచారని రేపల్లె నియోజకవర్గం కాపుల సంఘం నాయకులు స్పష్టం చేశారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు కార్యాలయంలో ఇటీవల వైఎస్ఆర్సిపి లో జగన్మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన క్రమంలో మోపిదేవి శ్రీనివాసరావును రేపల్లె నియోజకవర్గం లోని నాయుడు వర్గం నాయకులు దుశ్యాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా నాయుడు వర్గం నాయకులు మాట్లాడుతూ గడిపిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి కొమ్ముకాసినప్పటికీ అధికార ప్రభుత్వం నాయుడు వర్గాన్ని పట్టించుకోవడం మానేసి అక్రమ కేసులు జరిగిందని దీంతో స్తబ్దతగా నిలిచిపోవడం జరిగిందన్నారు మోపిదేవి శ్రీనివాసరావు తమ వర్గం నుండి వైఎస్సార్సీపీలో చేరడంతో మేమంతా వైఎస్ఆర్సిపి కి మద్దతుగా మాకు ఒక నాయకుడు దొరికాడనే సంతోషంతో మోపిదేవి శ్రీనివాసరావును సత్కరించుకోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను సత్కరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎవరికి రేపల్లె నియోజకవర్గం లో సీట్ ఇచ్చిన వారి గెలుపు కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేద్దామని పనిచేద్దామని పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేద్దామని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంతో రేపల్లె నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేసేలా ప్రతి ఒక్కరూ సైనికుల పని చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో చదలవాడ శ్రీనివాసరావు బేతపూడి కోటేశ్వరరావు వై శ్రీనివాసరావు బండ్రెడ్డి ప్రసాద్ ప్రసాద్ మాజీ ఎంపీటీసీ బుల్లిబాబు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సెల్ ఫోన్ మోజులో యువత.. భవిష్యత్తును కోల్పోతున్న తరాలు!

అచ్చంపేట, మే 20, మనసులో మాట: సాంకేతిక ప్రపంచంలో సెల్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయరాని భాగంగా మారిపోయింది. ముఖ్యంగా యువతలో మొబైల్ ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. అవసరానికి మించి ఫోన్లకు బానిసలవుతున్న యువత తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటూ ఆరోగ్యం, చదువు, కుటుంబ బంధాలు మరియు భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుకుంటున్నారు.

ప్రస్తుతం చిన్నపిల్లల నుంచి కాలేజీ విద్యార్థుల వరకు ఎక్కువ సమయం మొబైల్ ఫోన్‌లకే పరిమితమవుతున్నారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఫోన్ చూడటం నుంచి రాత్రి పడుకునే వరకు సోషల్ మీడియా, వీడియోలు, రీల్స్, ఆన్‌లైన్ గేమ్స్‌తో గడుపుతున్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, షార్ట్ వీడియో యాప్స్ ప్రభావం యువతపై తీవ్రంగా పడుతోందని విద్యావేత్తలు చెబుతున్నారు.

ముఖ్యంగా విద్యార్థులు చదువుపై దృష్టి కోల్పోతున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ఫోన్ వినియోగం కారణంగా చదువుకు కేటాయించే సమయం తగ్గిపోతోంది. దీంతో పరీక్షల్లో ఫలితాలు దెబ్బతింటున్నాయి. కొంతమంది యువకులు రాత్రివేళల వరకు ఫోన్ ఉపయోగించడం వల్ల నిద్రలేమి, ఒత్తిడి, మానసిక ఆందోళనలకు గురవుతున్నారు.

ఆరోగ్య పరంగా కూడా సెల్ ఫోన్ అధిక వినియోగం ప్రమాదకరంగా మారుతోంది. కంటి చూపు మందగించడం, తలనొప్పి, మెడ నొప్పి, ఒత్తిడి, మానసిక అస్థిరత వంటి సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఫోన్‌కు అలవాటు పడిన యువత బయట ఆటలు, వ్యాయామం వంటి శారీరక కార్యకలాపాలకు దూరమవుతున్నారు. దీంతో ఊబకాయం వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి.

అలాగే కుటుంబ సభ్యులతో గడిపే సమయం తగ్గిపోవడం వల్ల బంధాలు బలహీనపడుతున్నాయి. ఇంట్లో అందరూ ఒకేచోట ఉన్నా ఒక్కొక్కరు తమ తమ ఫోన్లలోనే మునిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. తల్లిదండ్రుల మాటలు వినకుండా, ఫోన్ లేకపోతే అసహనం వ్యక్తం చేసే స్థాయికి కొంతమంది యువత చేరుకుంటున్నారని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారం, ప్రమాదకర ఛాలెంజ్‌లు, అసభ్యకర కంటెంట్ యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపులు కూడా పెరుగుతున్నాయి. కొంతమంది యువకులు ఫోన్ మోజుతో సమాజానికి దూరమై ఒంటరితనానికి గురవుతున్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని, యువత కూడా సమయపాలన పాటిస్తూ సెల్ ఫోన్‌ను అవసరమైన మేరకే ఉపయోగించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. విద్య, జ్ఞానం, ఉపాధి అవకాశాల కోసం సాంకేతికతను వినియోగిస్తేనే యువత భవిష్యత్తు బంగారు బాటలో నడుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు

దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా

స్వర్ణకారులను రెచ్చగొట్టే కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి

- ప్రధాని మోదీ సూచనలు దేశ ఆర్థిక రక్షణ కోసమే

- భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు

గుంటూరు మే 20 (మనసులో మాట):: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు దేశ ఆర్థిక పరిస్థితులు, విదేశీ మారక నిల్వలు, పెట్టుబడి సమతుల్యత మరియు భారత ఆర్థిక భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇచ్చిన సూచనలను కొందరు కార్పొరేట్ బంగారు వ్యాపార సంస్థలు కావాలనే వక్రీకరించి దేశంలో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు తీవ్రంగా విమర్శించారు.

ఈ సందర్భంగా వై.వి. సుబ్బారావు మాట్లాడుతూ, ప్రధాని మోదీ గారు ఎప్పుడూ దేశ ప్రయోజనాలను ముందు పెట్టి మాట్లాడే నాయకుడని, ఆయన ఇచ్చే ప్రతి సూచన వెనుక దేశ ఆర్థిక భద్రత మరియు సామాన్య ప్రజల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కానీ కొన్ని పెద్ద కార్పొరేట్ బంగారు కంపెనీలు తమ వ్యాపార లాభాల కోసం కోట్లాది స్వర్ణకారులను భావోద్వేగాలకు గురిచేస్తూ ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేయిస్తున్నాయని వై.వి.సుబ్బారావు ఆరోపించారు.

దేశంలో రెండు కోట్ల మంది స్వర్ణకారులు ఉన్నారని

చెప్పి వారిని రెచ్చగొట్టడం, ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయించడం పూర్తిగా బాధ్యతారాహిత్య చర్య అని అన్నారు. తమ వ్యాపార ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను పక్కన పెట్టి ప్రజల్లో ఆందోళనలు సృష్టించడం అత్యంత దురదృష్టకరమని సుబ్బారావు పేర్కొన్నారు.

భారతదేశం ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న తరుణంలో దేశాన్ని అస్థిరపరిచే విధంగా, పెట్టుబడి వ్యవస్థను దెబ్బతీసే విధంగా, ప్రజల్లో భయాందోళనలు కలిగించేలా కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో చిన్న వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులు, స్వర్ణకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందని, ముద్ర లోన్స్, పీఎం విశ్వకర్మ యోజన వంటి పథకాల ద్వారా సంప్రదాయ వృత్తులకు ప్రోత్సాహం అందిస్తోందని గుర్తుచేశారు.

దేశ ప్రజలు తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా, కార్పొరేట్ ప్రయోజనాల కోసం జరుగుతున్న దుష్ప్రచారాలను గుర్తించాలని వై.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు. దేశం ముందు వ్యాపార లాభాలు తర్వాత అనే భావనతో ప్రతి భారతీయుడు ఆలోచించాలని ఆయన అన్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లడం కోసం ప్రధాని మోదీ గారు కృషి చేస్తున్నారని, అలాంటి నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను దేశ ప్రజలు ఎప్పటికీ సహించరని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు స్పష్టం చేశారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన నరసరావుపేట మాజీ కౌన్సిలర్ల బృందం!

- పదేళ్లుగా ఎన్నికలు లేక ఆగిన నిధులు... త్వరగా ఎన్నికలు జరపాలని కమిషనర్ రమ్య కీర్తనకు విజ్ఞప్తి

- పట్టణ శానిటేషన్, వార్డుల విభజనపై చర్చించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కపిలవాయి శివప్రసాద్ బృందం

నరసరావుపేట మే 20 (మనసులో మాట): నరసరావుపేట పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన, పట్టణ మొదటి మహిళా కమిషనర్ రమ్య కీర్తన ని బుధవారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కపిలవాయి శివప్రసాద్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణ ప్రగతి, పలు కీలక సమస్యలపై కమిషనర్‌తో మాజీ కౌన్సిలర్లు సుదీర్ఘంగా చర్చించారు. గత పది సంవత్సరాలుగా నరసరావుపేటలో మున్సిపల్ ఎన్నికలు జరగకపోవడం వల్ల మున్సిపాలిటీకి రావాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు నిలిచిపోయాయని, దీనివల్ల పట్టణ అభివృద్ధి

కుంటుపడుతోందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే కోర్టు కేసులను పరిష్కరించి నరసరావుపేట మున్సిపల్ ఎన్నికలు జరిగేలా చొరవ చూపాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మాజీ కౌన్సిలర్ల విజ్ఞప్తిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. పట్టణంలో శానిటేషన్ మెరుగుదల, రాబోయే రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ తదితర అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపల్ సర్వాంగీణ అభివృద్ధి కోసం స్థానిక రాజకీయ నాయకులు, పురపాలకులు మరియు పట్టణ ప్రజలు తనకు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి శివప్రసాద్‌తో పాటు బీజేపీ మాజీ కౌన్సిలర్ వల్లపు కృపారావు, ఏలూరు సుబ్బారెడ్డి, చల్లా శ్రీనివాసరావు, షేక్ సుభాని, పెనుగొండ వెంకటేశ్వర్లు, కొల్లంశెట్టి శ్రీనివాసరావు, సిటీ కేబుల్ బాబు, చాముండేశ్వరి, ఎస్ఎస్ఎన్ కాలేజీ ఎన్సీసీ రాజు, మన్సూర్ సహా మొత్తం 22 మంది మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సభ్యులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని డిగ్రీ విద్యార్థి మృతి

నాదెండ్ల మే 20, మనసులోమాట, ఎదురు ఎదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో డిగ్రీ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని జంగాలపల్లి గ్రామంలో, చోటుచేసుకుంది. నరసరావుపేట రూరల్ ఎస్సై చల్ల కిషోర్ తెలిపిన వివరాలు ప్రకారం పలనాడు జిల్లా నాదెండ్ల మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన మద్ది శ్రీకాంత్ (24) నరసరావుపేట ఒక ప్రైవేట్ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. కాలేజీ సెలవులు కావడంతో శ్రీకాంత్ నరసరావుపేట లోని ఒక ఐస్ కంపెనీలో పని చేస్తున్నాడు. మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో గ్రామంలోని తమ కుటుంబ సభ్యుల నిర్మిస్తున్న హోటల్ కు సరుకులు తీసుకొని

నరసరావుపేట నుండి ద్విచక్ర వాహనంపై జంగాలపల్లి వస్తుండగా గుంటూరు రూరల్ మండలం నల్లపాడు కు చెందిన వెంకటేష్ నల్లపాడు నుండి నర్సరావుపేట వైపు వెళ్తూ జొన్నలగడ్డ గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి రెండు ద్విచక్ర వాహనాలు వేగంగా వచ్చి అదుపుతప్పి ఢీకున్నాయి . ఈ సంఘటనలో శ్రీకాంత్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటేశు తీవ్రంగా గాయపడగా 108 అత్యవసరసరిష్ ద్వారా చికిత్స కొరకు నరసరావుపేట ప్రైవేటు వైద్యశాల తరలించారు. శ్రీకాంత్ తల్లి అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాల తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిషోర్ తెలిపారు.

పనుల సీజన్...

ఇంజనీరింగ్ పనులు పూర్తి కావాలి

గుంటూరు, మే 20 మనసులో మాట).. పనుల నిర్వహణకు అనుకూలమైన సీజన్ అని, ఈ సీజన్ లో అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ ఆదేశించారు. రహదారులు, భవనాలు శాఖ, ప్రజా ఆరోగ్య శాఖ, వివిధ మున్సిపాలిటీల ఇంజినీరింగ్ విభాగాలతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా ఇంజినీరింగ్ విభాగాల క్రింద జరుగుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. ఇది పనులు చేయుటకు అనుకూలమైన సమయం అని అన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రూ. 4 వందల కోట్లతో చేపడుతున్న నీటి పథకం పనుల నిర్వహణ పక్కాగా జరగాలన్నారు. ఈ పథకం వలన 30,359 కనెక్షన్ లు ఇవ్వడం జరుగుతుందని, పనులను సమన్వయంతో చేస్తూ ఒక పని వలన మరో పని చేయుటకు ఆటంకం కలుగరాదని స్పష్టం చేశారు. 27 ట్యాంక్ ల పనులు వెంటనే ప్రారంభం కావాలని అన్నారు. తాగు నీటి నమూనాలను తరచూ పరీక్షలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెన్సార్ వంటి పరికరం ఏర్పాటు చేసి రియల్ టైమ్ లో సమాచారం అందేందుకు పరిశీలించాలని చెప్పారు. తర్వాత అతిసార వంటి వ్యాధులు ప్రభలకుండా తక్షణ చర్యలు తీసుకొనుటకు దోహదం అవుతుందని తెలిపారు.

అమృత్ పథకం కింద వివిధ మున్సిపాలిటీలలో మంజూరైన పది చెరువులు జూన్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రజా ఆరోగ్య శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. జలధార జల హారతి పనులు జూన్ 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. జలధార పనులలో పూడికలు, గుర్రపు డెక్క, తుప్పలు తొలగించాలని, చెరువులోకి నీటి పారుదల జరగాలని ఆదేశించారు. గుంటూరు చానెల్ లో ఎక్కడా గుర్రపు డెక్క తొలగించినట్లు కనిపించడం లేదని అన్నారు.

తాగు నీరు సరఫరా చేసే నీటి వసతులలో మురుగు నీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నీరు కలియకుండా మున్సిపాలిటీలో స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెనాలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్.టి.పికి భూ సేకరణకు అవసరమగు ప్రక్రియ తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు. పూడిక తీసే పనులు మే చివరి నాటికి పూర్తి కావాలని స్పష్టం చేశారు. పొన్నూరు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న 78 పనులలో 69 పనులు పూర్తి అయ్యాయని మున్సిపల్ అధికారులు తెలియజేయగా మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఒక్క రోజు బంద్ నేపథ్యంలో మూత పడ్డ మెడికల్ షాప్ లు

గురజాల, మే 20 : (మనసులో మాట): ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ పిలుపు మేరకు గురజాల లో అన్నీ రిటైల్ మెడికల్ షాపులు బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో మందులు అమ్మే ఈ-ఫార్మసీల నియంత్రణపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ బంద్ నిర్వహించడం జరిగింది అని చెప్పారు.ఈ - ఫార్మసీ పై చట్టపరమైన అన్ని అంశాలు పరిశీలించి సరైన నిర్ణయం తీసుకోవాలని ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ప్రతినిధులు కేంద్ర డ్రగ్ నియంత్రణ సంస్థను కోరారు అని వారు తెలిపారు.

పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నందు

ఓపి సేవలు ప్రారంభం

గురజాల, మే 20 (మనసులో మాట): పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ మరియు హాస్పిటల్ నందు బుధవారం నుండి ఓపి సేవలు ప్రారంభం అయ్యాయి. శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్య అతిది గా పాల్గొని ఆయన ఓపీ సేవలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ పల్నాడు ప్రభుత్వ వైద్యశాల ను నిర్మించినదని అన్నారు. అంతకముందు ఆయన వైద్య కళాశాల లో పని చేసేందుకు నూతనం గా నియమించబడ్డ ఉద్యోగులకు నియామక పత్రాలు అందించి, అభినందనలు తెలిపారు.కార్యక్రమం లో డి.ఎమ్.ఈ రాధికా రెడ్డి, డి.అర్.ఓ నరదముణి, ఆర్ డి ఓ మురళీ కృష్ణ, గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరా చారి,పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత , సూపరింటెండెంట్ గౌరీ , స్పెషల్ ఆఫీసర్ రామన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

గల్లీ నుండి ఢిల్లీకి బయలు దేరిన పదవ తరగతి విజేతలు

గుంటూరు, మే 20 (మనసులో మాట): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవి ప్రోత్సాహంతో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు బుధవారం ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీలో విహార యాత్రతో పాటు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ఇతర ఉన్నత స్థాయి వ్యక్తులను కలవనున్నారు.

ఈ మేరకు ఏ.టి.అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, శాసన సభ్యులు గల్లా మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుల పట్ల ఉన్న అపోహలు అన్నింటికి, అందరికీ సమాధానం మీరే అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారు, మంచి మౌలిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉన్న అపోహలను పారద్రోలారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ర్యాంక్ లు సాధ్యం అని నిరూపించారని అన్నారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రైవేట్ పాఠశాలలను దాటి ప్రభుత్వ పాఠశాలలు వెళ్లాలనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ మార్కులు సాధించి మీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు, తమ్ములకు, చెల్లెళ్ళకు స్ఫూర్తిని, ప్రేరణను నింపారని అన్నారు. పిల్లల చదువులకు బాగా సహకరించి, గొప్ప విజయాలు సాధించడంలో తోడ్పాటును తల్లిదండ్రులు అందించడం పట్ల అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో, విద్యార్థులను తర్ఫీదు ఇవ్వడంలో ప్రత్యేక దృష్టి సారించిన ఉపాధ్యాయులను "మీ బోధన, స్ఫూర్తి గొప్పదని" అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులుగా మీరు నమ్మకాన్ని కలిగించారు. స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని జిల్లా కలెక్టర్ ప్రేరేపించారు. మిమ్మల్ని ఎవరూ ఆపలేరని, ఇబ్బందులను అధిగమించి లక్ష్యం చేరే వరకు విశ్రమించ వద్దని సూచించారు. ఇటువంటి మంచి కార్యక్రమంను శాసన సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వంద రోజుల కార్యక్రమం అమలు చేయడం మంచి సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. గల్లీ నుండి ఢిల్లీకి విద్యార్థులు వెళ్ళుటకు ఎల్.వి.ఆర్ అండ్ సన్స్ అధినేత వెంకటేశ్వరరావు, శ్రీ బ్రమర ట్రస్ట్ అధినేత గల్లా రామచంద్ర రావు ఎంతో సహకారం అందించారని చెప్పారు. ఢిల్లీలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ఇతర అతిరథ మహారథులను కలవడానికి కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్ని ఏర్పాట్లు చేసి సహకారం అందించారని తెలిపారు. విద్యార్థులు మంచి స్ఫూర్తి పొందాలని, భవిష్యత్తులో ఉత్తమ ర్యాంకులు సాధించి, ఉత్తమ స్థాయిలు పొంది, ఉత్తమ పౌరులుగా నిలవాలని ఆకాక్షించారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, ఇతర అధికార, అనధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.